జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 95 | హైదరాబాద్, జనవరి 23 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## మరోసారి అసంపూర్తిగా ముగిసిన రైతు సంఘాల చర్చలు

ఢిల్లీ: నూతన వ్యవసాయ చట్టాలపై ప్రభుత్వం, రైతు సంఘాల మధ్య జరిగిన చర్చలు మరోసారి అసంపూర్తిగానే ముగిసాయి. ఇప్పటి వరకు 11 సార్లు కేంద్ర ప్రభుత్వం, రైతు సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ చర్చలు మాత్రం? కొలిక్కిరాలేదు. నూతన వ్యవసాయ చట్టాలు రద్దు చేయాల్సిందేనని రైతు సంఘాలు భీష్మించుకు కుర్చోగా, కేంద్రం మాత్రం చర్చలు జరిగిన ప్రతిసారి కొత్త ప్రతిపాదనలతో ముందుకొస్తోంది. తాజాగా రెండేళ్ల పాటు చట్టాలను నిలిపివేస్తామని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను రైతు సంఘాల నేతలు తిరస్కరించడంతో కొత్త ప్రతిపాదనలేమీ ఉండబోవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో రైతు సంఘాలతో చర్చలకు దాదాపుగా బ్రేక్ పడినట్లైంది. రైతులు మాత్రం? చట్టాలు రద్దు చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించేంత వరకు తమ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని వెల్లడించారు.

## కేసీఆర్‌తో నీతి ఆయోగ్ బృందం సమావేశం



హైదరాబాద్,జనవరి 22, ప్రజాపాలన : నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ కుమార్, అడ్వైజర్ అవినాష్ మిశ్రా, కన్సల్టెంట్ డాక్టర్ నమ్రత సింగ్ పన్వార్, రీసెర్చి ఆఫీసర్ కామరాజు, వైస్ చైర్మన్ పీఎస్ రవీంద్ర ప్రతాప్ సింగ్ లతో కూడిన బృందం ఇవాళ ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ధన ప్రభావాన్ని సహించేది లేదు:ఈసీ



కోల్‌కతా,జనవరి 22, ప్రజాపాలన : ఎన్నికల్లో ధన బలం, కండ బలం, అధికార యంత్రాంగం దుర్వినియోగాలను సహించేది లేదని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) సునీల్ అరోరా చెప్పారు. పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నిరోధించేందుకు ఎన్నికల కమిషన్ వ్యయ పరిశీలకులు కృషి చేస్తారన్నారు. అధికార దుర్వినియోగాన్ని సహించబోమని చెప్పారు. ఏప్రిల్–మే నెలల్లో జరిగే శాసన సభ ఎన్నికల ఏర్పాట్లను సునీల్ అరోరా పరిశీలించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, మిగతా 2లో..

## 'విశ్వైక' తత్వంతో భారతదేశం ప్రపంచానికి దిశానిర్దేశం చేయగలదు:ఉపరాష్ట్రపతి



హైదరాబాద్,జనవరి 22, ప్రజాపాలన : 'వసుధైవ కుటుంబకం' అనే భారతీయ సనాతన భావన ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న సమకాలీన సమస్యలకు పరిష్కారాల దిశగా మార్గనిర్దేశం చేయగలదని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. విద్వేషం, హింస, మతోన్మాదం, సాంఘిక దురభిమానం వంటి విభిన్న ధోరణుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు మరియు సమాజాల సామాజిక ఐక్యత క్షీణిస్తున్న తరుణంలో సనాతన భారతీయ తాత్విక కోణమైన విశ్వైక భావన ప్రత్యేక ఔచిత్యాన్ని కలిగి ఉందని అభిప్రాయపడ్డారు. భారతీయ జీవన విధానంలోనే ప్రజాస్వామ్య భావ కాంతులు ఉన్నాయని తెలిపిన ఉపరాష్ట్రపతి, ఇక్కడి జీవన వైవిధ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉందని తెలిపారు. మన నాగరిక విలువలు మానవుల్లోని శక్తివంతమైన సచేతన వైవిధ్యాన్ని గుర్తించాయని, మనం ఒకే దివ్యత్వంలో భాగమైనందున ఈ వైవిధ్యంలో స్వాభావిక సంఘర్షణ లేదని తెలిపారు. అటువంటి ప్రపంచ దృక్పథం, పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనంతో పాటు స్థిరమైన, సమగ్రమైన పురోగతిని సాధించే దిశగా సమిష్టి ప్రయత్నాలు కొనసాగించాలని ఉపరాష్ట్రపతి సూచించారు. ప్రొఫెసర్ జి.కె. శశిధరన్ ఆంగ్లంలోకి అనువదించిన శ్రీ నారాయణ గురు పద్య సంపుటి 'నాట్ మెనీ, బట్ వన్' పుస్తకాలను హైదరాబాద్ నుంచి అంతర్జాల వేదిక ద్వారా ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ నారాయణ గురు ఆధునిక భారతదేశాన్ని ప్రభావితం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న ఆయన, ఆయన బహుముఖ ప్రజ్ఞాశీలి మాత్రమే గాక గొప్ప మహర్షి, అద్వైత తత్వ ప్రతిపాదకులు, ప్రభావవంతమైన కవి, గొప్ప తాత్వికవేత్త అని కొనియాడారు. విశేషమైన సంఘ సంస్కర్తగా నారాయణ గురు పోషించిన పాత్రను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, అంటరానితనం లాంటి సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆలయ ప్రవేశ ఉద్యమాన్ని ముందుండి నడిపారని తెలిపారు. శివలింగాన్ని అపవిత్రం చేస్తున్నారన్న ఛాందస వాదుల నిరసనల మధ్య వైకోం ఆందోళనలకు ప్రేరణిచ్చి మహాత్మ గాంధీ సహా దేశవ్యాప్తంగా ప్రజల దృష్టిని ఆకర్షించారని తెలిపారు. శివగిరి తీర్థయాత్రలో భాగంగా పరిశుభ్రత, విద్య, వ్యవసాయం, వాణిజ్యం, మిగతా 3లో..

## బస్తీ దవాఖానాల్లో ఉచిత డయాగ్నొస్టిక్స్ కేంద్రాలు

### డయాగ్నొస్టిక్ సెంటర్లలో ఈసీజీ, అల్ట్రాసౌండ్:మంత్రి ఈటల



హైదరాబాద్,జనవరి 22, ప్రజాపాలన :బస్తీ దవాఖానాల్లో పేదలకు ఉచిత వైద్య పరీక్షల కోసం డయాగ్నొస్టిక్స్ కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పేదలు వేలాది రూపాయలు ఖర్చుచేసి వైద్యం చేయించుకునే పరిస్థితిలేదని, వారికి అందుబాటులో ఉండేలా డయాగ్నొస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కేంద్రాల్లో రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. నగరంలోని లాలాపేటలో కొత్తగా ఏర్పాటుచేసిన డయాగ్నొస్టిక్స్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనతరం మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలో నేడు ఎనిమిది డయాగ్నొస్టిక్స్ కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఈ కేంద్రాల్లో ఎక్సరే, ఈసీజీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, రేడియాలజీ సహా 57 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్నారు. పేదలకు రూపాయి ఖర్చులేకుండా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తమని చెప్పారు. త్వరలోనే మరో 8 డయాగ్నస్టిక్స్ కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇందులో భాగంగా గాంధీ దవాఖానలో రూ.35 కోట్లతో అత్యాధునిక కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎనిమిది ఆపరేషన్ థియేటర్లతో అవయవ మార్పిడి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆధునిక సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలో ల్యాబులు విజయవంతమైతే జిల్లాల్లోనూ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలు అందించేలా డయాగ్నొస్టిక్స్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పటు చేస్తున్నది. ఇప్పటివరకు రక్త, మూత్ర పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నది. కొత్తగా ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు, రేడియాలజీ పరీక్షలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇవాళ లాలాపేట, శ్రీరాంనగర్, అంబర్‌పేట్, బార్కాస్, జంగంపేట, పానీపురా, పురానాపూల్, సీతాఫల్‌మండిలో డయాగ్నస్టిక్స్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేశారు.

## భూమా అఖిలప్రియకు బెయిల్



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు బెయిల్ మంజూరైంది. శుక్రవారం నాడు అఖిలప్రియకు సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రూ. 10 వేల పూచీకత్తు ఇద్దరు షూరిటీలను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. చంచల్ గూడ జైల్లో 17 రోజులుగా అఖిల ప్రియ రిమాండ్‌లో ఉంటున్న విషయం విదితమే. రేపు అనగా శనివారం నాడు అఖిల జైలు నుంచి విడుదల అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మిగతా 3లో..

## మే 17 నుంచి పదో తరగతి పరీక్షలు?

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. 9వ తరగతి నుంచి ఆపై తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించనున్నారు. ఈ క్రమంలో పదో తరగతి పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారా? అనే అంశంపై విద్యార్థుల్లో సందేహం ఉంది. అయితే మే 17వ తేదీ నుంచి పది పరీక్షలు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మే 26వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించి, ఆ మరుసటి రోజు నుంచి జూన్ 13వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనను పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి పంపింది. ఈ ఏడాది 70 శాతం సిలబస్‌తోనే పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**ఆరు సబ్జెక్టులకు ఆరు పరీక్షలే..**

గతంలో ఆరు సబ్జెక్టులకు 11 పరీక్షలు నిర్వహించేవారు. కానీ ఈసారి కేవలం ఆరు సబ్జెక్టులకు ఆరు పరీక్షలు నిర్వహించనున్నారు. నాలుగు ఎఫ్ఏ(ఫార్మెటివ్ అసెస్‌మెంట్) టెస్టులకు గానూ రెండు ఎఫ్ఏ టెస్టులను మాత్రమే నిర్వహించనున్నారు. మొదటి ఎఫ్ఏను మార్చి 15 నాటికి, రెండో ఎఫ్ఏ టెస్టును ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయనున్నారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్‌ను మే 7 నుంచి 13వ తేదీ మధ్యలో నిర్వహించే అవకాశం ఉంది. విద్యార్థులకు పూర్తిస్థాయి హాజరు శాతం లేకున్నప్పటికీ వార్షిక పరీక్షలకు అనుమతివ్వనున్నారు.

## ట్రంప్ ఇప్పుడు ఏం చేస్తున్నారో తెలుసా?

న్యూయార్క్,జనవరి 22, ప్రజాపాలన : నాలుగేళ్ల పాటు అమెరికా అధ్యక్షుడిగా ఉండి.. కొత్త అధ్యక్షుడికి తప్పనిసరి పరిస్థితుల్లో అయిష్టంగానే తన బాధ్యతలు అప్పగించి వెళ్లిపోయిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలని సహజంగానే చాలా మంది అనుకుంటారు. తన హయాంలో కొన్ని సంచలన నిర్ణయాలతో, దూకుడైన ధోరణితో ముందుకు వెళ్లిన ట్రంప్.. ఇప్పుడిక తన దృష్టిని ఫ్యామిలీ బిజినెస్ పైకి మళ్లించారు. కరోనా కారణంగా తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన తన వ్యాపారాలను తిరిగి పట్టాలెక్కించే ప్రయత్నం మొదలుపెట్టారు. బైడెన్ ప్రమాణ స్వీకారానికి హాజరు కాకుండానే హెలికాప్టర్ ఎక్కి ఫ్లోరిడా వెళ్లిపోయిన ట్రంప్.. ఇక సీరియస్‌గా బిజినెస్ చేయాలని నిర్ణయించారు.

**అన్ని బిజినెస్‌లూ లాస్‌లోనే..**

ట్రంప్ అమెరికాలో బడా వ్యాపారవేత్త. ఆయనకు హోటళ్లు, రిసార్ట్‌ల వ్యాపారాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడవన్నీ నష్టాల్లో కూరుకుపోయాయి. డోరల్ గోల్ఫ్ ప్రాపర్టీ, వాషింగ్టన్ హోటల్, రెండు స్కాటిష్ రిసార్ట్‌లు భారీ నష్టాలు చవిచూశాయి. ఆయన వ్యాపారాలన్నీ నష్టాల్లో ఉన్నాయని తేలడంతో పలు బ్యాంకులు, రియల్ ఎస్టేట్ బ్రోకరేజీలు, గోల్ఫ్ సంస్థలు ట్రంప్ కంపెనీకి కటీఫ్ చెప్పేయనున్నట్లు ప్రకటించాయి.




**భారీగా అప్పులు**

ట్రంప్ కంపెనీ 30 కోట్ల డాలర్లకుపైగా అప్పుల్లో కూరుకుపోయింది. వచ్చే నాలుగేళ్లలోనే ఈ అప్పు చెల్లించాల్సి ఉంది. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న నాలుగేళ్లు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌తో కలిసి ఆయన వ్యాపారాన్ని చూసుకున్నారు. అయితే తమ కంపెనీల మరీ అంత కష్టాల్లో ఏమీ లేదని, గోల్ఫ్ బిజినెస్ గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉన్నదని ఎరిక్ ట్రంప్ చెబుతున్నారు. ఇప్పుడీ వ్యాపారాలన్నింటినీ మళ్లీ గాడిలో పెట్టే పనిలో ట్రంప్ ఉన్నారు.




# పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పాటించి, ప్రజలకు ఆదర్శంగా నిలవాలి

**రామగుండం సీపీ వి.సత్యనారాయణ**








మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి22, ప్రజాపాలన :పోలీసులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి , ప్రజలకు ఆదర్శంగా నిలవాలని రామగుండం పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ అన్నారు. కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో "32 వ నేషనల్ రోడ్డు సేఫ్టీ నెల" లో భాగంగా ఏసీపీ ట్రాఫిక్ బాలరాజ్, సీఐ ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ గురించి పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రూల్ ఈజ్ రూల్... రూల్ ఫర్ ఆల్ అనే మాట తరచూ వింటుంటామని అదేవిధంగా ప్రజలు మాత్రమే నిబంధనలు పాటించాలి, ప్రభుత్వ అధికారులు తమ ఇష్టానుసారంగా ప్రవర్తిం చొచ్చు అని ఇలాంటి మాటలు వింటుంటాం అని గుర్తుచేశారు. ముఖ్యంగా పోలీసులు విషయంలో ప్రజలు మరింత అసంతృప్తిని వెలిబుచ్చుతుంటారని ఈ లాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని అన్నారు. ఈకార్యక్రమం అనంతరం ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనాలను పరిశీలించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిది లోని పెద్దపల్లి,మంచిర్యాల జిల్లా లోని పోలీస్ సిబ్బందికి అందరికి వాహనాలు ఉన్న లేకున్నా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండేలా తప్పకుండా చూడడం జరుగుతుంది అని సీపీ అన్నారు. ఒక నెల రోజులలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సిబ్బంది వాహనాలు కి సంబందించిన అన్ని పత్రాలు మరియు హెల్మెట్ తప్పని సరిగా ఉండేలా చూడాలి అని సీపీ గారు అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో డీసీపీ మంచిర్యాల ఉదయ్ కుమార్ రెడ్డి, ఏసీపీ ట్రాఫిక్ రామగుండం బాలరాజ్, సీఐ ట్రాఫిక్ మంచిర్యాల ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ లు వినోద్, సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త రిమాండ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి22, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని అక్కలపల్లి గ్రామ సర్పంచు భర్త చాపెడి విజయ్ కుమార్ ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు భీమిని ఎస్సై కొమురయ్య తెలిపారు. ఈ నెల 16 న ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీఓ విజయ్ ప్రసాద్ కు విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా తీవ్రమైన పదజాలంతో దూషించినందుకు ఎంపిఓ విజయ్ ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అధికారులను దూషించడం సరైన పద్ధతి కాదని అట్టి వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎస్సీ నిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయాలి



జన్నారం,జనవరి22(ప్రజాపాలన) :రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగులకు ఎస్ఎస్ డిసి పథకం ద్వారా ఎలాంటి బ్యాంక్ లింకేజి లేకుండా ఋణాలు మంజూరు చేయాలని దళిత సంఘాల నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, తాళ్ళపెల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నలభై యూనిట్ల తో మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ యూనిట్లలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేకుండా యూనిట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం యూనిట్లను పెంచినట్లైతే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అద్యక్షులు తిమ్మాపూర్ సర్పంచ్ జాడి గంగాధర్, మహ్మదాబాద్ సర్పంచ్ లక్ష్మణ్,నాయకులు దుర్గం అమృత రావు, కామెర వెంకట స్వామి, దుర్గం నందయ్య,జాడి వెంకట్ లు పాల్గొన్నారు.



## కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

సారంగాపూర్, జనవరి 22 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దగ్ధం చేశారు. గురువారం రోజున ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అయోధ్యలో శ్రీరామ మందిరానికి ఎవరు డబ్బులు ఇవ్వవద్దని బీజేపీ నాయకులు భిక్షాటన చేస్తున్నారని వ్యాఖ్యలు చేయడంతో జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మరియు జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఒక అజ్ఞానిలాగ వ్యాఖ్యలు చేసిన విద్యాసాగర్ రావు రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో చిత్తుకాక తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకపోతే ఇల్లు ముట్టడి చేయడానికి కూడ వెనుకాడమని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు గంగారెడ్డి శాంతయ్య బద్దెల గంగరాజం దీటి వెంకటేశ్ కంచర్ల నరేష్ కంపెల్లి శేఖర్ పాలగొని మల్లేష్ ఏశాల రాజు అజ్మీరా యాదయ్య నాయక్ తోడేటి నరేష్ ఆకుల పొచన్న పాల్గొన్నారు.

## స్పందించి సమస్యలు పరిష్కరించండి

**జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి22, ప్రజాపాలన :మండలంలో నెలకొన్న సమస్యల పై స్పందించి తొందరగా పరిస్కారించాలని జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ని జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ఆద్వర్యంలోస్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న రాజకీయ ,ఆర్థిక ,అభివృద్ధి , సంక్షేమ సమస్య లతో బాటు జిల్లా ప్రగతి పై చర్చించారు. జన్నారం జడ్పీటీసీ పలు ప్రజా సమస్యలను జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరే మహిళా వైద్యురాలు ఉన్నారని , మరో వైధ్యుడు అవసరం ఉందని అన్నారు. గతంలో నియమించిన వైద్యుడు విధులకు హాజరు కాకుండా వెళ్ళి పోయాడని ,దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని విచారించాలని కోరారు. అదేవిధంగా మండలంలో ఒకే సూపర్ వైజర్ ఉండటం వలన అంగనవాడి ల పర్యవేక్షణ కొరవడిందని పేర్కొన్నారు. నిడివి ఓ రిటైర్మెంట్ అయ్యి రెండు నెలలు అవుతున్నా కొత్తగా నియమాకం జరగలేదని అన్నారు. దీంతో అంగనవాడి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యిందని అన్నారు. అంగనవాడి కేంద్రాలకు నాన్యత లేని చిన్ని చిన్న కోడిగుడ్లు గుత్తేదారు సరపరా చేస్తున్నాడని , సెంటర్లలో వేయకుండా అంగనవాడి కార్యకర్తలకు ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. దీనిపై చర్య తీసుకోవాలని కోరారు. జడ్పీ చైర్మన్ స్పందించారు. సమస్య ల పరిస్కారం దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సభ్యుల లేవనెత్తిన సమస్యల పై వివరణ కోసం సంబంధించిన శాఖలను ఆదేశించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ,ఆయా మండలాల జడ్పీటీసీ లు, అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేయాలి:జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రజాపాలన :ఈ నెల 26న జరుగు గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణలో ఉదయం 9 గం.ఎలకు జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖలకు కేటాయించిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా అన్ని శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్. ని సెక్షన్ పర్యవేక్షకులు సదానందం, మంచిర్యాల తహశిల్దార్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ) : మున్సిపల్ పరిధిలోని గంగారం గ్రామంలో అండత్ డ్రైనేజీ పనులను ప్రారంభించామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు గంగారంలో రూ. 2 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను, రూ. 4 లక్షల వ్యయంతో ఒక సీసీ రోడ్డు, రూ. 5 లక్షలతో మరో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం 27వ వార్డు గంగారంలో ఒక లక్ష రూపాయలతో వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు సురేష్, రాజ్యలక్ష్మి రమణ, టీఆర్ఎస్ నేత రమణ, ఏఈ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మ దగ్ధం




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి22,ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం బిజెపి నాయకులు చేస్తున్న విరాళాల సేకరణపై తెరాస ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మను స్థానిక బిజెపి నాయకులు శుక్రవారం దగ్ధం చేశారు . ఈ సందర్భంగా బిజెపి చెన్నూర్ టౌన్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ నిధులు సేకరిస్తే బిచ్చగాళ్ల తో పోల్చడం హేయమైన చర్య అని అన్నారు. ఒక ఉన్నత పదవిలో ఉండి రామ మందిర్ నిర్మాణం కోసం నిధులు సేకరిస్తున్న వారిపై బాధ్యత రహితంగా వాక్యాలు చేయడం దురదృష్టం అని అన్నారు. ఈ నిధి సేకరణ లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో మాత్రమే నిధి సేకరణ జరుగుతుంది అన్నారు. హిందు ద్రోహులకు వచ్చే ఎన్నికల్లో రాజకీయ సమాధి అవ్వడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీకాంత్, కొంపెల్లి బనేశ్,టౌన్ బి.జె.వైయం. అధ్యక్షుడు గడ్డం మహేష్,బి.జె.వైయం.ప్రధాన కార్యదర్శి పొగుల సాయి,ఎస్సి మోర్చా అధ్యక్షుడు గడిపెల్లి సంతోష్,మోటల దేవందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలానికి ఎస్సీ కార్పొరేషన్ 14 యూనిట్లు



మల్లాపూర్, జనవరి 22 ( ప్రజాపాలన ):మల్లాపూర్ మండలానికి ఎస్సీ యాక్షన్ ప్లాన్ క్రింద 2020- 21 సంవత్సరానికి గాను మల్లాపూర్ మండలం కు 14 యూనిట్లు కేటాయిం చబడినవి వీటికి ఎస్సీ అభ్యర్థులు ఆన్లైన్లో ఈ నెల 31వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని ఎంపీడీవో కల్పన తెలిపారు.

## రాష్ట్ర జెడ్పిటిసి ల సంఘం అధ్యక్షులుగా బెల్లం శ్రీనివాస్



ఎాలే ం ం తిరుమలాయపాలెం జనవరి 22 ప్రజా పాలన :ఖమ్మం జిల్లాతెలంగాణ జడ్పిటిసి. ల సంఘం అధ్యక్షులుగా. ఖమ్మం జిల్లా తిరుమల పాలెం జెడ్ పి టి సి. సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నికలను పంచాయతీ రాజ్ చంబార్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేశారు రాష్ట్రం నలుమూలల. నుంచి వచ్చిన జడ్పిటిసి. ల సదస్సులో ఈ ఎన్నిక నిర్వహించారు. బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షులుగా. ఎన్నుకున్నందుకు. మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఏనాడు వమ్ము చేయనని. జెడ్ పి టి సి లకు వచ్చే నిధులు విధుల విషయాల్లో జడ్పిటిసి ల హక్కులను కాపాడతానని అందరికీ సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రూరల్ మండల సమావేశము






మధిర, జనవరి 22, ప్రజాపాలన :గుండా శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రూరల్ మండల ఇన్చార్జి జ్వాలా గారు మాట్లాడుతూ మండల కమిటీ బూతు స్థాయిలో బూత్ అధ్యక్షులు నియమించాలని పార్టీని గ్రామీణ ప్రాంతాలలో డెవలప్ చేయాలని తెలియజేస్తూ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిధి సేకరణకు అందరూ కలిసికట్టుగా హిందూ బంధువులను కలవాలని తెలియజేయడం జరిగింది మరియు బిజెపి నాయకులు కొప్పురావూరు రామ యోగేశ్వరరావు గారు పెరుమలపల్లి విజయ రాజు గారు రామిశెట్టి నాగేశ్వరావు గారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ తరఫున ప్రేమేందర్ రెడ్డి గారు పోటీ చేయడం జరుగుతుంది. కావున అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామీణ ప్రాంతం లో భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా ఈరోజు నరేంద్ర మోడీ బండి సంజయ్ గారి సారధ్యంలో పార్టీలో పని చేయడానికి మధిర మండలం తరఫున జెడ్పీటీసీ గా పోటీ చేసిన కనపర్తి ప్రకాష్ రావు గారు వారి అనుచరులతో మరియు మాటూరు రెంటపల్లి లక్ష్మణ్ రావు గారు వారి అనుచరులతో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది భవిష్యత్తులో మోడీ గారు బండి సంజయ్ గారి సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా అత్యధికంగా భారతీయ జనతా పార్టీలో చేరికలు ఉంటాయని ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి చంటి నాగర్ పాడు నుంచి ఆవుల కృష్ణ గారు టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్య వరపురామకృష్ణ గారు బత్తిని నాగభూషణ శివరాజు సుమంత్ దానరి సాయి తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎన్నికల్లో ధన ప్రభావాన్ని సహించేది లేదు:ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న హింసాత్మక సంఘటనల గురించి విలేకర్లు ప్రశ్నించినపుడు అరోరా స్పందిస్తూ, తీవ్రమైన నేరాలపై సమీక్షించాలని భావిస్తున్నామన్నారు. ప్రతి కేసును, దాని వెనుకగల రాజకీయ అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. రాజకీయ సభలపై రాళ్ళు విసిరేవారిపై చర్యలు తీసుకోవడం గురించి అడిగినపుడు అరోరా మాట్లాడుతూ, ఎన్నికల తేదీలను ప్రకటించిన తర్వాత మాత్రమే ఎన్నికల కమిషన్ చర్య తీసుకోగలదని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి బైక్ ర్యాలీలకు అనుమతించబోమని చెప్పారు. ఇదిలావుండగా, ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను రాజకీయ పార్టీలు కోరాయి. ఓ రాజకీయ పార్టీకి ఓటు వేయాలని సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలను బీఎస్ఎఫ్ (సరిహద్దు భద్రతా దళం) బెదిరిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ గురువారం ఫిర్యాదు చేసింది. టీఎంసీ ఆరోపణలను బీఎస్ఎఫ్ తోసిపుచ్చింది. బీఎస్ఎఫ్‌పై ఆరోపణలు దురదృష్టకరమని సునీల్ అరోరా శుక్రవారం పేర్కొన్నారు.




## కోరుట్ల ఎమ్మెల్యే ను అరెస్టుచేయాలి: బీజేపీశ్రేణుల డిమాండ్

గొల్లపల్లి, జనవరి22 (ప్రజాపాలన):ఈ రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే హిందువుల మనోభావాలను దెబ్బతీసే విదంగా హిందువుల ఆరాధ్యదైవం శ్రీరాముని గుడి కి నిధిసేకరణకు డబ్బులు ఇవ్వద్దు అంటూ అనుచిత వాక్యాలు చేసినందుకు కేసీఆర్ దిష్టి బొమ్మ ని దగ్ధం చేయడం తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యాసాగర్ రావు ని అరెస్ట్ చేయాలనిడిమాండ్ చేస్తూ బీజేపీ పార్టీశ్రేణులు పిర్యాదు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కస్తూరి సత్యం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీపాతుల గంగారాం,బీజేవైయం జిల్లా నాయకులు కొక్కు లక్ష్మణ్, వనపర్తి రాజేందర ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు స్వామి ఉపాధ్యక్షుడు గోలి రమేష్, మల్లారెడ్డి, చరణ్ ,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, చిలివేరి సత్యం, గంగరాజం,రాయమల్లు బీజేవైయం నాయకులు కసాని గంగాధర్ ,నవీన్,శ్రీనివాస్, రాజ్ కుమార్,కృష్ణా, శ్రీకాంత్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలు దేశానికి ఆదర్శం

### మల్లాపూర్ మండలం లో పలు గ్రామాల్లో రైతు వేదికల ప్రారంభోత్సవాలు ప్రారంభించిన మంత్రులు నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్

మల్లాపూర్, జనవరి 22 ( ప్రజాపాలన ) :రాష్ట్రంలో రైతు వేదికల నిర్మాణం దేశానికి ఆదర్శవంతమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండల పర్యటనలో భాగంగా మొదట మొగిలిపేట్ గ్రామంలో రైతు వేదిక భవన ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. అదే గ్రామంలో జామియా మసీదు ప్రహరీ గోడ కి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని తిరిగి మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామంలో గ్రామంలో రైతుల కోసం నిర్మించిన మరో రైతు వేదిక భవన ప్రారంభోత్సవం చేసి తదనంతరం మండల కేంద్రంలో నిర్మించిన మూడవ రైతు వేదిక భవనం మరియు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ భవనాన్ని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి ప్రాంభించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వాటిని అమలు చేస్తూ రైతును రాజులా చూస్తుందన్నారు. సుమారు 300 మంది రైతులు సమావేశం జరుపుకునే విధంగా రైతు వేదికల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత సాగు నీటి వసతి, 24 గం టల విద్యుత్, రైతు బందు, రైతు బీమాను ప్రవేశపెట్టి రైతులను కంటికి రెప్పలా టీఆర్ఎస్ ప్రభుత్వం చూసుకుంటోందన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ హిందూ గుడిల గురించి కెసిఆర్ కు తెలిసినంతగా దేశాన్ని పరిపాలించిన నాయకులకు తెలియదని, తెలిస్తే టిఆర్ఎస్ పై విమర్శలు చేయరని,రైతులకు అవినీతి లేకుండా పారదర్శకమైన పాలనను టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ రవి, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కాటిపెల్లి సరోజన అదిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాదుర్క నర్సయ్యు, శరత్ గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, టి.ఆర్.ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వెంపెట్ నర్సారెడ్డి, ఎంపీడీవో కల్పన, తహశీల్దార్ రమేష్, చిట్యాల లక్ష్మణ్ , పలువురు రైతులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ) : వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, బంది రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజీ రెడ్డి, అబ్దుల్ నబీ, సతీష్, మనోహర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, రామయ్యు, రంగా రెడ్డి, శేఖర్ రెడ్డిలతో పాటు సుమారు 50 మంది ఇతర పార్టీ నాయకులు తెరాస పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజాభిమానం చూరగొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై తెరాస పార్టీలో చేరుతున్నారని అన్నారు. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కొంపల్లి గ్రామం మున్సిపల్ లో కొత్తగా విలీనమైనందున అభివృద్ధి చేస్తారనే విశ్వాసంతోనే పార్టీలో చేరుతున్నామని అన్నారు. 12వ వార్డు అభివృద్ధికి పూర్తి ఆర్థిక సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రాములు, కోఆప్షన్ మెంబర్ రాజమల్లయ్యు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సూభాన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమా అఖిలప్రియకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

భార్గవ్‌కు చుక్కెదురు..

అఖిలకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు భార్గవ్ రామ్‌కు మాత్రం సికింద్రాబాద్ కోర్టులో చుక్కెదురైంది. భార్గవ్ రామ్ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. కాగా.. ఈ కేసులో %ూ%3 గా భార్గవ్ రామ్ ఉన్నాడు. కేసు దర్యాప్తులో ఉన్న సమయంలో ముందోస్తు బెయిల్ ఇవ్వదని పోలుసులు చెబుతున్నారు. బోయినపల్లిలో ప్రవీణ్ సోదారులను కిడ్నాప్ చేసిన తరువాత భార్గవ్ రామ్ స్వయంగా కారు నడుపుతూ ప్రవీణ్ రావు, అతని సోదరులను ఫామ్ హౌస్‌కి తీసుకెళ్లాడని.. ఆయన్ను విచారిస్తే మరికొంత సమాచారం బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సమయంలో బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు వెల్లడించారు.

## నేలకొండపల్లిలో డిగ్రీ కళాశాల, మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు





పాలేరు నేలకొండపల్లి జనవరి 22 ప్రజాపాలన :విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండే విధంగా నేలకొండపల్లిలో డిగ్రీ కళాశాల, మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కళాశాలకు భక్తరామథాసు పేరుతో నామకరణం చేయడం సహేతుకం.కోవిడ్ లాక్ డౌన్ అనంతరం ఫిబ్రవరిలో కళాశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విధ్యఖర్దులు కోవిడ్ నిబంధనలు పాటించాలి ప్రతి విద్యార్థి మాస్క్ దరగంచాలి, సోషల్ డిస్టెన్స్ పాటించాలి సబితా ఇంద్రారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మోడల్ డిగ్రీ కళాశాలు మంజూరైతే నేలకొండపల్లిలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది దీనివెనుక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కృషి ఎంతో ఉంది.ఇళ్లలో కూడిపెట్టలేని భోజనం గురుకులాల్లో తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం వడుతుంది.కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కాలేజీలు నడిపించాలి.ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుంది.నేలకొండపల్లి లో రూ 2 కోట్ల వ్యయంతో నిర్మించిన డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం, రూ 12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మోడల్ డిగ్రీ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ ఆర్ వి కర్ణన్, ఎమ్మెల్సీ భాలసాని లక్ష్మీ నారాయణ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, సర్పంచ్ రాయపూడి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీలో చేరిక



మధిర, జనవరి 22, ప్రజాపాలన :స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు సాయంత్రం మండల పరిధిలోని నక్కలగరుబు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చూసి సర్పంచ్ మునగ వెంకట్రావమ్మ సమక్షంలో మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు రెండు కుటుంబాలను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తరి నాగేశ్వరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,టిఆర్ఎస్ జిల్లా నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు, ఖమ్మంపాడు గ్రామశాఖ అధ్యక్షులు పిడికిటి సాంబశివరావు, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు, టిఆర్ఎస్ నాయకులు మునగాల వీరబాబు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎడదేశీ మల్లికార్జునరావు, గ్రామ కమిటీ సభ్యులు దేవిశెట్టి భాస్కరరావు, దేవిశెట్టి రవి, దేవిశెట్టి జగ్గయ్య, దేవిశెట్టి శ్రీను, దేవిశెట్టి అన్నమయ్యా, తాలూరి రామకృష్ణ, దోర్నాల కృష్ణ ,రెడ్డిపూడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయత వెల్లివిరిసిన జన్మదిన వేడుకలు



హైదరాబాద్: బోడుప్పల్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు,రాష్ట్ర గంగపుత్ర నాయకులు పాక మధుసూదన్ 52 వ పుట్టిన రోజు వేడుకలు ఆ సంఘం ఆవరణలో కార్యవర్గ సభ్యులు, ఆత్మీయులు, కాలనీ సభ్యుల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి.ప్రధాన కార్యదర్శి బంగారి కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడ్డ ఈ ఉత్సవం లో ఆయన మాట్లాడుతూ తమ అధ్యక్షుడు మధుసూదన్ రాష్ట్ర స్థాయిలో గంగపుత్ర జాతి అభ్యున్నతికి తన వంతు పాటుపడుతున్న తీరును ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతూ, ఆయన ఆయురారోగ్యాలతో మరింత ఉత్సాహంతో బోడుప్పల్ గంగపుత్ర సంఘ సేవకు కూడా పునరంకితమవ్వాలని ఆకాంక్షించారు. మధుసూదన్ పుట్టిన రోజు పురస్కరించుకొని బోడుప్పల్ కాలనీల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు,అధ్యక్షుడు,కోర్ కమిటీ తమ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య బృందం రామంతాపూర్ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేకమైన కేక్ కట్ చేయించారు.మధుసూదన్ ధన్యవాదాలు తెల్పుతూ ఆత్మీయుల మధ్య తన పుట్టిన రోజు చేయడం తనకెంతో ఆనందంగా ఉందని,జీవితంలో ఎన్నటికీ మరవురాని రోజుగా మిగిలిపోతుందని అన్నారు. కార్యక్రమంలో కూర బాలరాజ్, లింగమూర్తి, మల్లేశ్రావు, శ్రీనివాస్, జగన్నాథం, రాజారావ్, ఆర్.బిక్షపతి, నర్సింహాస్వామి, నాగరాజు, పాక బిక్షపతి, గుండు సత్యనారాయణ, ఎం.అశోక్, అనిల్ కుమార్, పంపరి బిక్షపతి,గ^డప సత్యనారాయణ, సూరయ్య,సాకేత్, దుర్గాప్రసాద్, సాత్విక్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లపై స్టే పొడిగింపు

హైదరాబాద్: ధరణి పోర్టల్‌లో వ్యవసాయేతర ఆస్తుల నమోదు, రిజిస్ట్రేషన్లపై గతంలో ఇచ్చిన స్టేను జూన్ 21 వరకు పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్ కు సంబంధించి దాఖలైన ఏడు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై హైకోర్టు సీజే జస్టిస్ హిమా కోహ్లీ ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఒకే అంశంపై అనేక పిటిషన్లు అవసరం లేదన్న ధర్మాసనం.. అందులో ఐదు పిటిషన్లను తోసిపుచ్చి, రెండింటిని విచారణకు స్వీకరించింది.ధరణిపై అభ్యంతరాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందని, ప్రభుత్వ వైఖరి తెలిపేందుకు సమయం కావాలని అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోరారు. ఏజీ విజ్ఞప్తిపై స్పందించిన ధర్మాసనం గతంలో ఇచ్చిన స్టేను జూన్ 21 వరకు పొడిగిస్తూ విచారణ వాయిదా వేసింది.

## ఆన్‌లైన్ క్లాసులు, అధిక ఫీజులపై హైకోర్టులో విచారణ ఏప్రిల్ 23కు వాయిదా



ప్రతీకాత్మక చిత్రం

హైదరాబాద్: ప్రైవేట్ పాఠశాలల్లో ఆన్ లైన్ తరగతులు, అధిక ఫీజులపై హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్ట్ ఏప్రిల్ 23 కి వాయిదా వేసింది. కరోనా కారణంగా లాక్ విధించడంతో విద్యాసంస్థలు ఆన్లైన్ తరగతులను ప్రారంభించాయి. అయితే, ఆన్లైన్ తరగతులు ప్రారంభించడంతో అన్ని పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

అయితే, ఇప్పుడు 9వ తరగతి పైబడి తరగతులు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనిపై హైకోర్టు ముందుగా ఈ నెల జనవరి 31 వరకు పరిణామాలే పరిశీలిస్తామని తెలిపింది. అయితే ఆన్లైన్ క్లాసులు జరపడం వలన పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్న దానిపై జీవో 46 ఉల్లంఘన జరుగుతోందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పాఠశాలలు తెరిచాక కూడా ఇతర ఫీజులు తీసుకోరాదా? అని హైకోర్టు ప్రశ్నించింది.

జీవో 46 ప్రకారం బోధన రుసుము మాత్రమే తీసుకోవాలని న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. వాదోపవాదాలు విన్న తర్వాత కోర్టు ఏప్రిల్ వరకు విచారణ జరుపుతామని తెలపడంతో వెంటనే న్యాయవాది అప్పట్లోగా పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తారని, త్వరగా విచారణ జరపాలని కోర్టును కోరారు. దీనికి సంబంధించి హైకోర్టు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ సూచించిన నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే తిరిగి చెల్లించేలా ఆదేశిస్తామని వెల్లడించింది. తదుపరి విచారణను హైకోర్టు ఏప్రిల్ 23 కు వాయిదా వేసింది.

# 'విశ్వైక' తత్వంతో భారతదేశం ప్రపంచానికి దిశానిర్దేశం చేయగలదు:ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

హస్తకళలు, సాంకేతిక శిక్షణ వంటి ఆదర్శాల సాధనను శ్రీ నారాయణ గురు ప్రచారం చేశారని పేర్కొన్నారు.ఈ విశ్వంలో ప్రతి మానవుడు పరమాత్మ స్వరూపమేనని, ఒకే విశ్వాత్మ ప్రపంచమంతా విస్తరించిందని నారాయణగురు నమ్మారన్న ఉపరాష్ట్రపతి, భారతీయత సారాన్ని తన పద్యాల్లో ఆవిష్కరించారని తెలిపారు. ప్రపంచంలోని స్పష్టమైన వైవిధ్యాన్ని ఐక్యతను చాటి చెప్పిన నారాయణగురు 'ఒకే కులం, ఒకే మతం, అందరికీ ఒకే దేవుడు (ఒరు జాతి, ఒరు మాథం, ఒరు దైవం మనుష్యాను)' అని ప్రవచించారని తెలిపారు. ఈ తత్వమే ఆయన సంస్కరణలకు, ఉద్యమాలకు ఆధారం అయ్యిందని, ఇది అసమానతలు, సామాజిక వివక్షను సమూలంగా రూపు మాపే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ మీద అత్యంత ప్రభావాన్ని చూపిన ఆధ్యాత్మిక మార్గదర్శకుల్లో నారాయణగురు ఒకరని అభివర్ణించిన ఉపరాష్ట్రపతి, వారు సామరస్యం, శాంతియుత సహజీవనం మరియు వైవిధ్యం పట్ల భారతదేశ ప్రత్యేకమైన దృష్టి కోణాన్ని ప్రచారం చేశారని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల పట్ల వారికున్న అపారమైన అవగాహన గురించి తెలియజేసిన ఉపరాష్ట్రపతి, తన రచనల ద్వారా విశ్వంలోని మూలాలను అన్వేషించే ఆధ్యాత్మికవేత్తగా తత్వజ్ఞానాన్ని (మెటా ఫిజిక్స్) ఆవిష్కరించారని, వారి ఆధ్యాత్మిక అంతర్ దృష్టికి సంబంధించిన ఉదాహరణలను ఉటంకించారు. ఈ రెండు సంపుటాలను రూపొందించేందుకు రచయిత, ప్రచురణకర్త చేసిన ప్రయత్నాలను అభినందించిన ఉపరాష్ట్రపతి, ఇలాంటి పుస్తకాలు భారతదేశ నాగరిక విలువల యొక్క మూలాలను లోతుగా అర్థం చేసుకోవడానికి దోహద పడతాయని తెలిపారు. భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకులకు అసాధారణ విశ్వవ్యాపిత తత్వం మరియు భారతీయ దృష్టి యొక్క సంగ్రహ అవలోకనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రొఫెసర్ జి.కె.శశిధరన్, టాటా ట్రస్టుల ధర్మకర్త ఆర్.కె. కృష్ణకుమార్, సి.ఈ.ఓ ఎన్. శ్రీనాథ్, పెంగ్విన్ రాండమ్ హౌస్ నుంచి అనిల్ ధార్కర్ తదితరులు అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు.

# ప్రజాపాలన


**సంపాదకీయం**

**శనివారం 23, జనవరి 2020**

## మనం మరచిపోయిన మానవత్వం

మానవత్వమే సహజన్యాయం. రాజ్యాంగన్యాయం కంటే సహజన్యాయం గొప్పది. మరి మన ప్రభువులు, న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు మానవతను పూర్తిగా మరిచిపోయారా? మంచితనమే మానవత్వం. పాలకులు మనుషుల వలే వ్యవహరించాలని భారత రాజ్యాంగం అవ్యక్తంగా ఆశిస్తున్నది. కరోనా కాలంలో తమ ఊళ్లకు కాలినడకన బయలుదేరిన వలస కార్మికులను ఆదుకునేందుకు కొన్ని హైకోర్టులు ప్రయత్నించినప్పటికీ సుప్రీంకోర్టు కొన్ని నెలల పాటు పట్టించుకోలేదు. ఇది మానవతకు వ్యతిరేకమని న్యాయకోవిదులు విమర్శించారు. జాతి హితులు ఒక వినతిపత్రం ఇచ్చిన తరువాతే సుప్రీంకోర్టు ప్రభుత్వానికి పలు ఆదేశాలు జారీ చేసి మానవతా విలువలను రక్షించే ప్రయత్నం చేసింది. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించాడన్న పాత సామెత ఈనాటి అమానుషానికి సరిపోతుందో లేదో?! ఢిల్లీ చలి అనుభవించిన వారే ఆ రైతుల కష్టాలు అర్థం చేసుకోగలుగుతారు. డిసెంబర్, జనవరి నెలల్లో ఉత్తరాది చలిని భరించడం కష్టం. తలుపులు అన్నీ మూసేసి ఇంట్లో కూర్చున్నా హీటర్లు ఉండాల్సిందే. మరి రక్తం గడ్డ కట్టే చలిలో నవంబర్ నుంచి ఇప్పటి వరకు యాభై రోజులుగా రైతులు బహిరంగంగా చలిగాడ్పులను ఎదుర్కొంటున్నారు. పాలకులు, అధికారులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఇళ్ళల్లోనే ఉండి వేడియంత్రాలు వాడుకుంటూ కూడా గజగజ వణుకుతున్నారు. హిమాలయ పర్వతాలకు సుదూరంగా ఉన్న రాష్ట్రాలలోని ప్రజలకు ఈ భరింపరాని చలి విషయం అర్థం కాదు. అయినా రైతులు వేలాదిగా రోడ్ల మీదకు వచ్చి అక్కడే రోజుల తరబడి రాత్రింబగళ్లు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు. తమ న్యాయబద్ధమైన ప్రయోజనాలను కాలరాచివేసే చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేస్తుంటే వారి మీద నీటి ఫిరంగులను వాడుతూ విపరీత జలధారలను విసిరే వారు మనుషులేనా? రాజ్యాంగ న్యాయ సూక్ష్మాలను తరువాత చూద్దాం. 'మేము రైతుల సమస్యలు వింటాం, మీరు వారి మీద నీటి ఫిరంగులు వాడకండి' అని ఒక్క న్యాయమూర్తి అయినా ఆదేశించారా? మన అన్నదాతలను ఈ విధంగా చంపుకోవడం హైందవ ధర్మమా? లేక మనం అనుసరించే సంస్కృతీ సంప్రదాయమా? రైతుచట్టాలను అన్యాయంగా సమర్థించే మేధావులు కూడా ఈ మాత్రం మానవత్వం చూపకపోవడం దారుణం కాదా? ఆ నీటిఫిరంగి వెనుక ఉన్నవాడు ఒక కట్టు బానిస. జీతం కోసం పనిచేసే ఒక యంత్రం. ఫిరంగి ఎంతో అతనూ అంతే. అతని వెనుక ఉన్న ఉన్నతాధికారులు, వారిని ఆదేశించే రాజకీయ, రాజ్యాంగ పదవుల్లో ఉన్న పెద్దలు మనం అంతా మనుషులమేనా? మానవత్వం అంటే మనకు తెలుసా? మూడు కొత్త వ్యవసాయచట్టాలను రద్దు చేస్తే ఈ దేశానికి, ఈ ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటి? కార్పొరేట్ వ్యవసాయ వాణిజ్యం నిలిచిపోయి దేశం నష్టపోతుందా? రైతులకు స్వేచ్ఛ ఇస్తున్నామని కదా మీ వాదంబీ తమకు ఆ స్వేచ్ఛ లేకపోయినా ఫరవాలేదని రైతులే అంటున్నారు కదా. వారి మాటను ఎందుకు ఆలకించరు? ఇన్నాళ్లూ చిన్నకారు, సన్నకారు రైతులు పండించిన ధాన్యాలను కనీస మద్దతు ధరకు అమ్మడానికి సహాయం చేస్తున్న చట్టాలు, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ధాన్యాలను తరలించి కృత్రిమ కరువు సృష్టించి చీకటిబజారు వ్యవహారాలతో వినియోగదారులకు అధిక ధరలకు అమ్మి లాభాలు చేసుకునే అవినీతి వ్యాపారాన్ని అరికట్టే చట్టాలు చెల్లకుండా కేంద్రం కొత్త శాసనాలను తీసుకువచ్చింది. దేశానికి ధాన్యాగారాల వంటి పంజాబ్, హరియాణాలలో రైతులకు చాలా రక్షణలు ఉండేవి. అవన్నీ ఇప్పుడు ఉండవు. ఆ రాష్ట్రాల చట్టాలు చెల్లబోవు. ఇప్పటి నుంచి ఏ సరుకులైనా ఏ ధాన్యాలనైనా ఎక్కడికైనా తరలించే స్వేచ్ఛ ఉంది. చీకటిబజారు కూడా ఇప్పుడు స్వేచ్ఛలో భాగం. వినియోగదారులకు ఏ ధరకైనా సరే కొనుక్కునే లేదా అసలు కొనకుండా ఉండే స్వేచ్ఛను ఈ చట్టాలు ప్రసాదిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం ఆర్డినెన్సులను జారీ చేసిన నాటి నుంచే ఆ రైతు వ్యతిరేక చట్టాల అమలు మొదలైంది. అనేకానేక వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో కొనుగోళ్లు నిలిచిపోయాయి. అవి చట్టాలుగా మారిన వెంటనే, నోటిఫై చేసి అత్యంత వేగంగా అమలు కొనసాగించారు. వెంటనే వర్తకులు వ్యవసాయ ఉత్పత్తులను కొనడానికి వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లకుండా స్వేచ్ఛగా కొనుక్కుంటున్నారు. ఎన్నో మార్కెట్లలో వర్తకులు మూడు శాతం శిస్తు కట్టడం మానేశారు. మార్కెట్ కమిటీల ఉద్యోగులు నిరుద్యోగులై పోయారు. వ్యవసాయదారులకు సాయం చేసే వ్యవసాయ మార్కెట్లు ఉంటాయని, వాటిని రద్దు చేయలేదని ప్రభువులు ప్రకటిస్తున్నారు. ఇవి వాస్తవాలేనా? వాటిని రద్దు చేయని మాట నిజమే అయితే వర్తకులు, రైతుల మధ్య ఒప్పందాలకు, వ్యవసాయ మార్కెట్ కమిటీల కోసం రాష్ట్రాలు చేసిన చట్టాలకు మధ్య వైరుధ్యం ఉంటే ఆ చట్టాలు పనికిరావని, ఒప్పందాలు మాత్రమే పనిచేస్తాయని కొత్త సాగుచట్టాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. మరి ఇది రాష్ట్ర చట్టాలను నిర్వీర్యం చేయడమే కాదూ? మన రాజ్యాంగం గురించి రాష్ట్రపతికి, మన కేంద్ర న్యాయశాఖ మంత్రికి, వారికి సహాయపడే రాజ్యాంగ నిపుణులకు తెలిసినంతగా రైతులకు తెలియదు. అయితే వర్తకులతో ఒప్పందాలు చేసుకునే స్వేచ్ఛను తమకు ఇచ్చారని రైతులకు అర్థం అయింది. అన్నదాతలను వ్యవసాయ మార్కెట్ నుంచి కార్పొరేట్ మార్కెట్‌లోకి తోసివేస్తున్నారని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు కల్పించిన మద్దతు ఏర్పాట్లు ఇక లభించవని, రాష్ట్రాలు చేసిన మద్దతు చట్టాలు చెల్లవని, రాష్ట్రప్రభుత్వాలు సహాయం చేయదలచుకున్నా చేయలేకపోవచ్చని రైతులకు అర్థమయింది. ఆర్థిక నిపుణులకు, కార్పొరేట్ల ద్వారానే ప్రగతి వస్తుందని నమ్మే కొందరు మేధావులకు, కొన్ని రాజకీయ పార్టీలకు మాత్రం ఈ వాస్తవం అవగతం కాలేదు. ఇకముందు కూడా అర్థం కాకపోవచ్చు. అర్థం చేసుకున్న రైతులు తమ ప్రాణాలు పణంగా పెట్టి రక్తం గడ్డ కట్టే చలిలో పోరాడుతున్నారు. నీళ్ల ఫిరంగులను ఎదుర్కొంటున్నారు. ఇక మిగిలింది సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు కూడా రైతులను రక్షించకపోతే ఎవరు రక్షిస్తారు? రోడ్ల మీదికి వచ్చి నిరసన వ్యక్తం చేసే హక్కు పేరుతో ఇతరుల రాకపోకలను నిరోధించే అధికారం రైతులకు లేదని రాజ్యాంగం తెలిసిన కొందరు న్యాయవాదులు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) ఒకటి వేశారు. రైతులను రోడ్ల మీదనుంచి ఖాళీ చేయించాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేయమని ఆ న్యాయనిపుణులు, వారి వెనుక ఉన్న కొన్ని శక్తులు ఆ ప్రజాహిత వ్యాజ్యంలో కోరారు. రైతుల మీద నీటి ఫిరంగులు ప్రయోగించవద్దని ప్రజాహిత వ్యాజ్యం వేసే వారెవరూ లేరు. అధికార పార్టీల్లో కూర్చుని పదవులు అనుభవిస్తున్న రాజ్యాంగ నిపుణులు అయినా కనీసం రైతుల మీద నీటి ఫిరంగులు ప్రయోగించకండి అని చెప్పడానికి సైతం భయపడుతున్నారు. ఇటీవల మహారాష్ట్ర హైకోర్టులో మన తెలుగుకవి వరవరరావు బెయిల్ పిటిషన్ విచారణ దశలో, ఎన్ఐఎను ఉద్దేశించి, 'మీ కేసులు సరే, వరవరరావుగారి వయసు గుర్తు పెట్టుకోండి. మనమంతా మనుషులం కదా' అని గౌరవనీయ న్యాయమూర్తులు అన్నారు. మానవత్వం లేని చట్టాల మధ్య ఇటువంటి మానవత్వపు మెరుపులు అప్పుడప్పుడు కనిపిస్తే మనం ఇంకా మనుషులమధ్యే ఉన్నామనిపిస్తుంది. ఎన్ఐఎకు మానవత్వం ఉందో లేదో ఎవరు చెప్పాలి? 'ఆందోళన చేసే రైతులలో వయోవృద్ధులు, పిల్లలు, మహిళలు ఇంటికి వెళ్లాలి. ప్రధాన న్యాయమూర్తి వారు ఇళ్లకు వెళ్లాలని కోరుకుంటున్నారని ఆ ఆందోళనకారులకు చెప్పండి. మీకు మామీద నమ్మకం ఉన్నా లేకపోయినా సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాలో మా బాధ్యత మేము నిర్వహిస్తాం' అని ఈ నెల 11న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ బాబ్డే అన్నారు. ఇలా మానవతాపూర్వకమైన మాటలు జడ్జీలు తప్పనిసరిగా మాట్లాడాలని రాజ్యాంగంలో ఉండదు. న్యాయమూర్తులు మానవులై మానవతతో మెలగాలని నియమాలు రాసుకోలేదు. ఎందుకంటే న్యాయమూర్తులు మానవులే కనుక మనుషులకు ఉండే మానవత్వం ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు భావించారు, ఉండాలని ఆశించారు. కేంద్రప్రభుత్వం రైతుల ఆందోళన విషయంలో వ్యవహరించిన తీరు పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి నిరాశానిస్పృహలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు పట్ల ప్రజల నిరాశానిస్పృహలనే ఆయన ప్రతిధ్వనించారు. అది వినగానే చట్టాల ఇనుప చట్రాలలో కూడా ఎక్కడో మానవత్వం చిగురించిందనిపించింది. యాభైరోజులకు పైగా అన్నదాతలు పొలాలు హాలాలూ వదిలి, ఇంటిల్లిపాదితో కలిసి వచ్చి రోడ్ల మీద వండుకుని తింటూ సమ్మె చేస్తున్నా ఉపేక్షిస్తున్న పాలకులు ఆ చట్టాలను వెనక్కి తీసుకోవడంలో పంతాలూ పట్టింపులు చూపుతున్నారు! ఇప్పటికే దాదాపు 30 మందికి పైగా రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. న్యాయం కోసం పోరాడుతున్న రైతులలో ఖలిస్తానీయులు ఉన్నారని మాట్లాడడమేమిటి? మనకు మానవత్వం ఉందా? మనం మనుషులమేనా?

# హైదరాబాద్ ఆత్మ సౌరభం



హైదరాబాద్ నగర ఆత్మకథను అక్షరాలుగా మలిచి అందించిన చరిత్రకారుడు, పాలనాదక్షుడైన అడ్మినిస్ట్రేటర్, ఉర్దూ భాషా ప్రేమికుడు, బహుగ్రంథకర్త నరేంద్ర లూథర్ అస్తమయం కచ్చితంగా హిందూ–ముస్లిం వారసత్వానికి తీరని లోటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్‌సెక్రెటరీగా ఉన్న కాలంలో హైదరాబాద్ మహానగరానికి నాలుగువందల యేండ్లు నిండడంతో ఈ నగర నిర్మాత, కవి, రాకుమారుడు, ప్రేమికుడు మొహమ్మద్ కులీకుతుబ్‌షా జీవిత చరిత్రను నరేంద్ర లూథర్ ప్రామాణికంగా రాసిండు. ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వం తరపున పబ్లికేషన్స్ డివిజన్ వాళ్ళు ముద్రించిండ్రు. ఈ పుస్తకంతో పాటు కులీకుతుబ్‌షా, భాగమతిల అజరామరమైన ప్రేమ గాథపై ఆయన నిర్మించిన డాక్యుమెంటరీ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులందుకున్నది. నిజానికి హైదరాబాద్ చరిత్రపై నరేంద్ర లూథర్ ప్రేమకు ప్రధాన కారణం ఉర్దూ భాష. దేశ విభజనకు ముందు 1932 మార్చి 23న ఇప్పటి పాకిస్థాన్‌లో జన్మించిండు. తాను చదువుకున్న లాహోర్ నగర సంస్కృతి, చరిత్రను హైదరాబాద్ నగరంలో ఆయన చూసుకున్నాడు. దేశ విభజనానంతరం 16 యేండ్ల వయసులో పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌కు వలస వచ్చిన లూథర్ చదువుల్లో రాణించాడు. ఇండియన్ సివిల్ సర్వీస్‌కు ఎంపికైన తర్వాత ఆయన మొదటి పోస్టింగ్ నెల్లూరు జిల్లాలో. 1955 బ్యాచ్‌కు చెందిన ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ అనంతరం హైదరాబాద్‌కు వచ్చి అప్పటి నుంచి ఈ నగరం గొప్పదనాన్ని దశదిశలా చాటి చెప్పిండు. తొలి నాళ్ళ నుంచే హైదరాబాద్ చరిత్రను, సంస్కృతిని అధ్యయనం చేయడం ఆరంభించాడు. లాహోర్‌లో మాదిరిగానే ఇక్కడ కూడా ముషాయిరా సంస్కృతి ఉండడంతో అది ఆయన్ని ఆకర్షించింది. ముషాయిరాలను ప్రోత్సహించే ఉద్దేశంతో 'జిందా దిలాన్ ఎ హైదరాబాద్' పేరిట ఒక సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ తరపున క్రమం తప్పకుండా గజల్, ముషాయిరా, కవి సమ్మేళనాలు నిర్వహించేవారు. ప్రధానంగా హాస్య, వ్యంగ్య ఉర్దూ కవిత్వాన్ని ప్రోత్సహించారు. మరుగున పడ్డ హైదరాబాద్ చారిత్రక కట్టడాలు, వ్యక్తులు, సంస్థలపై పత్రికల్లో కాలమ్స్ రాసిండు. హైదరాబాద్ ఆత్మకథ 'హైదరాబాద్ ఎ బయోగ్రఫీ' పేరిట 2006లో వెలువరించాడు. అంతేగాకుండా హైదరాబాద్ చరిత్రను మొదటిసారిగా ఫోటోల్లో రికార్డు చేసిన రాజా దీన్‌దయాల్ జీవిత చరిత్రను ఇంగ్లీషులో రాయడమే గాకుండా 130 ఏండ్ల కిందటి ఫోటోలను సేకరించి వాటిని కాఫీటేబుల్ బుక్‌గా అందంగా అందుబాటులోకి తీసుకొచ్చిండు. మరుగునపడ్డ హైదరాబాద్ చరిత్రను బొమ్మల్లో సాక్షాత్కరింపజేసిండు. ఈయన రాసిన పుస్తకాలు ఉర్దూ, తెలుగు, ఒడియా భాషల్లోకి తర్జుమా అయ్యాయి. హైదరాబాద్ గొప్పతనం, ఔన్నత్యం, ముల్కీ చరిత్రను తన రచనల్లో లూథర్ రికార్డు చేసిండు. 'లష్కర్' పేరిట సికింద్రాబాద్ చరిత్రనూ రాసిండు. చరిత్రను చిత్రికపట్టడమే గాకుండా చారిత్రక కట్టడాలు, హైదరాబాద్‌కు వందల ఏండ్ల నుంచి సొబగును కూరుస్తున్న గుట్టలను కాపాడేందుకు ఆయన ఉద్యమమే చేసిండు. 'ఆంధ్రప్రదేశ్ సేవ్ రాక్ సొసైటీ'ని ఏర్పాటు చేసి ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పాటైన గుట్టలను, రాళ్లను కాపాడేందుకు ప్రజల మద్దతు కూడగట్టిండు. అంతేగాదు తన గృహాన్ని గుట్టల మధ్యలోనే కట్టుకుండు. గుట్టలను తొలువకుండా వాటిని కాపాడుతూ తాను చెప్పే సిద్ధాంతాన్ని ఆచరించి చూపించిండు. రాళ్ళను సైతం ప్రాణమున్న మనుషుల్లాగా ప్రేమించిండు. తన రచనల ద్వారా హైదరాబాద్ చరిత్రను విశ్వవ్యాప్తం చేసిన నరేంద్ర లూథర్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణకు మద్దతుగా నిలిచిండు. తెలంగాణ హిస్టరీ సొసైటీ, తదితర సంస్థలు నిర్వహించే కార్యక్రమాలకు అండగా నిలిచిండు. హైదరాబాద్‌పై ప్రామాణికమైన రచనలు చేసిన నరేంద్ర లూథర్ ఐఎఎస్ అధికారిగా కూడా ప్రజల మన్ననలందుకున్నాడు. 1991లో రిటైరైన తర్వాత మరింత ఎక్కువగా తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. అందుకే ఎక్కువగా ఆయన రచనలు ఈ కాలంలోనే వెలువడ్డాయి. ఇవ్వాళ నరేంద్ర లూథర్ భౌతికంగా మన మధ్యన లేక పోయినా ఆయన రాసిన చారిత్రక పుస్తకాల ద్వారా ఎప్పటికి బతికే ఉంటాడు. హైదరాబాదే తన ఆత్మగా బతికిన గొప్ప మనిషికి నివాళి.

## సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ వైపు అందరి చూపు మళ్లింది. కరోనాతో ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి తోడు దేశవ్యాప్తంగా ఇంచుమించు అన్ని రాష్ట్రాలలో వరదలు, అతివృష్టితో పంటలు దెబ్బతిన్నాయి. పాకిస్థాన్, నేపాల్, చైనా వంటి ఇరుగుపొరుగు దేశాల నుంచి కూడా రోజు ఏదో ఒక రూపంలో సమస్యలు వెంటాడుతూనే వున్నాయి. ఇటువంటి క్లిష్ట సమయంలో భారత సామాజిక వ్యవస్థను గాడిన పెట్టడానికి నిర్మలమ్మ ఏ తాయిలాలు తీసుకొస్తున్నారో... సామాన్యులకు ఎటువంటి ఊరట లభిస్తుందోనని అందరూ ఎదురు చూస్తున్నారు. కరోనా కష్టకాలం నుంచి ప్రజలను కొంత మేర ఆదుకోవడానికి ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వం లక్షలాది కోట్లు సంక్షేమ పథకాలకు, రాయితీలకు కేటాయించింది. అయితే, అవి అసలైన అర్హులకు, లబ్దిదారులకు కనీసం 30 శాతం చేరలేదు. పాలకులలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం వల్ల ప్రజలు కూడా తీసుకుంటున్న ఋణాలను, పొందుతున్న రాయితీలను తాత్కాలిక ప్రయోజనాలకు, విలాసాలకు ఖర్చు పెడుతున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని సామాన్యులకు తాయిలాలు ఇస్తూ నేతలు వందలాది కోట్లు మేస్తున్నారు. భారత నేతలు, కుబేరులకు సంబంధించిన నల్లధనం స్విస్ బ్యాంకుతో పాటు ఇతర దేశాలలో 300 లక్షల కోట్లు దాగి ఉందని ఎప్పటినుంచో ప్రచారంలో ఉంది. తాజా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా నిర్మలా సీతారామన్ తోటి మంత్రివర్గ సభ్యులకు, ప్రధానికి విదేశాల నుంచి రప్పించవలసిన నల్లధనం గురించి సరైన సలహా ఇవ్వాలి. అందుకు పటిష్ఠమైన చట్టాన్ని రూపొందించడానికి సూచనలు చేయాలి. అలాగే పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి వంటి తీపిమాటలతో వేలాది ఎకరాలు ప్రభుత్వాల నుంచి నామమాత్రపు ధరకు పొందిన బడా పారిశ్రామికవేత్తలు ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, ఇతరత్రా వినియోగిస్తున్నందున అటువంటి వారి భరతం పట్టడానికి ఈ బడ్జెట్‌లో కట్టడి చేయాలి. ట్రస్ట్‌లు, ఎన్జీవోలు, ఇతర ధార్మిక సంస్థలు, ఆధ్యాత్మిక సేవలు, సామాజిక సేవల పేరుతో ప్రభుత్వానికి ట్యాక్స్

# నేతాజీ స్ఫూర్తితో..!

**(నేడు నేతాజీ జయంతి సందర్భంగా)**



బ్రిటీష్ వారికి వ్యతిరేఖంగా ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని మహాత్మా గాంధీ ఆకస్మాత్తుగా ఆపివేయడంతో భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ వంటి నాటి యువ దేశభక్తులు తీవ్ర ని ం ు తా ్స ్ ి ని కి గురయ్యారు. శాంతియుతంగా పోరాడితే మనదేశానికి స్వాతంత్రం రాదని నేతాజీ వంటివారు భావించారు. అందుకే వారు వి ప్ల వ వా ం్గా న్ని ఎంచుకున్నారు. ఆంగ్లేయులపైకి దూసుకొచ్చిన బాణం నేతాజీ సుభాష్ చంద్రబోస్. .ఫిబ్రవరి 4, 1944వ సంవత్సరం ఆంగ్లేయుల ఏకాధిపత్య పిడికిలి నుంచి భారత్‌ను రక్షించేందుకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ బయలుదేరిన రోజు. ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిన పోరాడి స్వతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్.స్వాతంత్రం కోసం చేసిన పోరాట చివరిఘట్టంలో రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో అప్పటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాతీయ శక్తుల సహాయంతో అన్యదేశ మట్టిలో కాలూని భారత్ స్వాతంత్ర్య పోరాటంలో నిమగ్నమైన ఏకైక వీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నేతాజీ జరిపిన పోరాటం ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించింది. అహింస మార్గంలో మాత్రమే స్వాతంత్ర్యం లభించదని ఆయుధాలను చేతపట్టే స్వాతంత్ర్యాన్ని సాధించగలమనే నినాదాన్ని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లేవనెత్తారు. భారత్ ఆయుధాలతో సైనిక మార్గంలో పోరాడటం తెలుసని ప్రపంచానికి ఎత్తి చూపిన ఘనత నేతాజీకే చెందుతుంది. నేతాజీ ధనిక కుటుంబంలో పుట్టినా,దేశకోసం ఆయన పోరాడిన విధానం మరువలేనిది.అహింసా మార్గంలో మాత్రమే కాకుండా వీర మార్గంలో కూడా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన నేతాజీ తన 23వ ఏటనే భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యుడిగా చేరారు. 1897వ సంవత్సరం జనవరి 23వ తేదీ ఒరిస్సా, కటక్ లో నేతాజీ జన్మించారు. తండ్రి జానకీ నాథ్. తల్లి ప్రభావతీ బోస్, చిన్న నాటి నుంచే విద్యారంగంలో రాణించిన నేతాజీ శ్రీ రామకష్ణ, స్వామి వివేకానంద మార్గంలో పయనించారు. "మానవసేవే మాధవసేవ" అనే నినాదాన్ని నమ్మారు. బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా, కాంగ్రెన్‌ను సంప్రదించకుండా భారతదేశం తరపున యుద్ధాన్ని ప్రకటించింది. కనుక బ్రిటిష్ వైస్‌రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో ఈ నిర్ణయం పట్ల బోసు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు ప్రారంభించాడు. వెంటనే బ్రిటిషు ప్రభుత్వం అతనిని జైలులో పెట్టింది. 7 రోజుల నిరాహార దీక్ష తరువాత విడుదల చేసింది. కాని అతని ఇంటిని పర్యవేక్షణలో ఉంచింది. ఇక అప్పట్లో తనను దేశం వదలి వెళ్ళనివ్వరని గ్రహించిన బోస్ 1941 జనవరి 19న, ఒక పఠాన్ లాగా వేషం వేసుకొని తన మేనల్లుడు శిశిర్ కుమార్ బోస్ తోడుగా ఇంటినుండి తప్పించుకొన్నాడు. ముందుగా పెషావర్ చేరుకొన్నాడు. అక్కడ అతనికి అక్బర్ షా, మొహమ్మద్ షా, భగత్ రామ్ తల్వార్‌లతో పరిచయమైంది. 1941 జనవరి 26న, గడ్డం పెంచుకొని, ఒక మూగ, చెవిటి వాడిలాగా నటిస్తూ, ఆఫ్ఘనిస్తాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతం ద్వారా, మియాఅక్బర్ షా, అగాఖాన్‌ల సహకారంతో ఆఫ్ఘనిస్తాన్ లోంచి కాబూల్ ద్వారా ప్రయాణించి సోవియట్ యూనియన్ సరిహద్దు చేరుకున్నాడు. రష్యాకు బ్రిటన్‌తో ఉన్న వైరం వల్ల తనకు ఆదరణ లభిస్తుందనుకొన్న బోస్‌కు నిరాశ ఎదురైంది. రష్యాలో ప్రవేశించగానే ఎన్ కె వి డి అతనిని మాస్కోకు పంపింది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీని పటిష్ట పరిచారు. మొదట 1942 లో కెప్టెన్ మోహన్ సింగ్ మరో జాతీయవాది రాస్ బీహారీ బోస్ సహకారంతో ఈ సంస్థని స్థాపించారు. తర్వాత నేతాజీ దీనికి నాయకత్వం వహించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ,జపాన్ వంటి దేశాలు ఓడిపోవడంతో బోస్ అంచనాలు తప్పాయి. బోస్ మరణంపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. జైహింద్ అనే నినాదంతో భారతీయులలో దేశభక్తిని నింపడానికి ఆయన కృషి చేసారు. ఆయన జయంతిని పరాక్రమ దివస్ గా జరపాలని కేంద్రం నిర్ణయించింది. నేతాజీ తన సైన్యంలో హిందువులతో పాటు ముస్లింలకి ,మహిళలకి కూడా సముచిత స్థానం కల్పించారు. కెప్టెన్ లక్ష్మీ సెహెగల్ వంటి వారు భారత జాతీయ సైన్యంలో పనిచేసారు. ఆయన స్ఫూర్తిని నేటి నాయకులు కొన సాగించాలి.

**యమ్. రామ్ ప్రదీప్**
**తిరువూరు**
**9492712836**

## అఖిలభారత మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో..

# పోక్సో చట్టం పై గొప్ప అవగాహన సదస్సు

**ప్రముఖ వైద్యులు మరియు అఖిల భారత మానవ హక్కుల సంఘం సభ్యులు డాక్టర్ ఎన్ శంకర్ నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జనవరి 22, ప్రజాపాలన :చిన్న పిల్లలపై లైంగిక వేధింపులను నిరోధించే చట్టం POCSO పై ప్రజలలో సరైన అవగాహన లేదని అటు ప్రభుత్వం గాని ఇటు న్యాయవ్యవస్థ గాని ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో సరైన అవగాహన కల్పించ లేక పోతున్నాయని అందులకే చిన్నారులపై లైంగిక వేధింపులు రోజురోజుకు పెరిగి పోతున్నాయని వాటిని అరికట్టి ప్రజల్లో సరైన అవగాహన కల్పించడానికి త్వరలో కొత్తగూడెంలో అఖిలభారత మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో గౌరవనీయులు జస్టిస్ చంద్రయ్య లాంటి మేధావులు సామాజిక అభ్యుదయ వాదులతో పోక్సో అవగాహన సదస్సును కొత్తగూడెంలో నిర్వహించబోతున్నమని ప్రముఖ సర్జన్ సామాజిక అభ్యుదయవాది మరియు అఖిల భారత మానవ హక్కుల సంఘం సభ్యులు డాక్టర్ ఎన్ శంకర్ నాయక్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా వారు అఖిలభారత మానవహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఐ శ్రీనివాస గౌడ్ గారిని కొత్తగూడెం ఆహ్వానించి ప్రముఖ కళాకారుడు సామాజిక అభ్యుదయవాది మద్దెల శివ కుమార్ తదితరులతో ఈ అవగాహన సదస్సు గురించి చర్చించారు . ఈ సందర్భంగా వారు శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారిని శాలువాలు బొకేలతో సత్కరించి అభినందించారు అఖిలభారత మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారు దేశవ్యాప్తంగా అందిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా కొనియాడుతూ త్వరలో ఈ సదస్సు యొక్క కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని వివరాలన్నిటినీ వెల్లడిస్తామని డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్ సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్ మద్దెల శివ కుమార్ లతోపాటు జిల్లా అధ్యక్షులు ఎం జానకిరామ్ సినీ నటులు టి ధనరాజ్ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు మూడు బాలు ఆర్ఎంపీ డాక్టర్ టీ జోసెఫ్ బాలు తదితరులు పాల్గొన్నారు.



**మద్దెల శివకుమార్**
**ఎంఏ బీఈడి**

## పేద విద్యార్థికి ఆర్థికంగా చేయూత నిచ్చిన పబ్బతి వెంకట మోహన్ రావు అండ్ బ్రదర్స్



మధిర, జనవరి 22, ప్రజాపాలన :ఆర్యవైశ్య సోదరుడు, మిట్టపల్లి యోగేష్ -ఖమ్మం నివాసి, న్యాయవాదిగా చదువుకొనుటకు తెలంగాణ రాష్ట్రంలో లా సెట్ పరీక్షలో మంచి ఉత్తీర్ణత ర్యాంకు 1030 సాధించిన ఆర్థిక పరిస్థితి సహకరించ లేనందువలన కనీస ఫీజు 26000/- రు"లు కట్టే స్తోమత అవకాశం లేనందువలన సోదరుడు నిన్న మధిర సేవా సమితి ద్వారా విజ్ఞప్తి చేసినాడులి. లివారి విజ్ఞప్తి మేరకు మన సేవా సమితి ద్వారా మన మధిర పట్టణ వాసులు ప్రముఖులు పసుర కెమికల్స్ అధినేత శ్రీ పబ్బతి వెంకట మోహన్ రావు గారు అండ్ బ్రదర్స్ హైదరాబాద్, వారు నిండు మనసుతో స్పందించి సోదరుడు చదువుకు ఆటంకం లేకుండా అభ్యసించుటకు వారు మానవతా హృదయం, దైవానుగ్రహము తో, కాలేజీ ఫీజు రు"లు 26000/- చెల్లించుటకు మాటనిచ్చి సహకరించిన వారి కుటుంబానికి మధిర సేవా సమితి ద్వారా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం.

## వాహనదారులు రహదారి చట్టాలను పాటించాలి

**జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ): రహదారి చట్టాలు నియమాలు నిబంధ.ంనలం పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ఎంవిఐ జోసెఫ్ లతో కలిసి ఆటో డ్రైవర్లకు 32 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు చక్రాల వాహనం నడిపే ముందు సీట్ బెల్ట్ కట్టుకోవాలని సూచించారు. ఆటో లో ప్రయాణించే ప్రయాణికుల క్షేమమే లక్ష్యంగా ప్రయాణించాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డుపై ప్రయాణించే పాదచారులను సురక్షితంగా రోడ్డు దాటే వరకు ఓపికతో ఉండాలని సూచించారు. రహదారులపై అతి వేగంగా తమ వాహనాలను నడిపి పాదాలు కొని తెచ్చుకో రాదని హితవు పలికారు. మద్యం మాదక ద్రవ్యాలు తీసుకొని వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో నడప రాదని హెచ్చరించారు. వాహనాలను నడిపేటప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడరాదని సూచించారు. వాహనదారుడు వాహనం నడిపే మార్గం వైపే దృష్టి సారించాలన్నారు. తమ వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు.

## ఫిబ్రవరి నెల నుండి ఐరిన్ స్కానింగ్ లేదా ఓ.టి.పి. ద్వారా బియ్యం పంపిణీ

**జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 22, ప్రజాపాలన :ఫిబ్రవరి మాసం నుండి ఐరిన్ స్కానర్లు లేదా ఓ.టి.పి. ద్వారా మాత్రమే చౌకధరల దుకాణాల నుండి నరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి మాసంవరకు 423 చౌకధరల దుకాణాల ద్వారా మూడు ఎంపికలలో అనగా వేలిముద్రల బయోమెట్రిక్, ఐరిన్ స్కానర్లు, ఓ.టి.పి. ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరిగిందని, ఉన్నత న్యాయస్థానము, కమీషనర్, పౌర సరఫరాల శాఖ, హైదరాబాద్ ఆదేశాల ప్రకారము ఫిబ్రవరి నుండి కరోనా దృష్ట్యా వేలిముద్రల అథెంటికేషన్ ద్వారా పంపిణీ తీసివేయడం జరిగిందని తెలిపారు. రేషన్కార్డు కలిగిన లబ్దిదారులు తమ ఆధార్కార్డుకు వారి మొబైల్ నంబర్లను సమీపంలోని ఆధార్ సెంటర్ నందు అనుసంధానం చేయించుకోవాలని చూసించారు. ఆధార్ కార్డుకు మొబైల్ అనుసంధానం ఉంటేనే ఓ.టి.పి. వస్తుందని తెలిపారు. రేషన్ డీలర్లు వేలిముద్రల కొరకు లబ్దిదారులను ఒత్తిడి చేయరాదని, ఈ వియమైన ఆయా మండలాల తహాశిల్దార్లు విస్తృత ప్రచారం చేయడంతో పాటు డీలర్లకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు.

## మత్స్యకారుల ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వాలి

**చేవెళ్ళ మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (ప్రజాపాలన) : మత్స్యకారుల జీవన ఆర్థిక పరిస్థితులు మెరుగు అవ్వాలని చేవెళ్ళ మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ఆర్థికాభివృద్ధి సాధించలేదని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు పడవల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా ఏర్పడినా ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపన లేకపోవడంతో నిరుద్యోగ సమస్య తీవ్రమయ్యిందని పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్య విద్య అందుబాటులో లేకస్థితులు దాపురించాయని వివరించారు. నిరుద్యోగ సమస్యను కొంతైనా తీర్చుటకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నైపుణ్య శిక్ష అందజేస్తుందని అన్నారు. నైపుణ్య శిక్షణ పొందిన అనంతరం ఉద్యోగాల కల్పన కూడా కల్పిస్తుందని హామీ ఇచ్చారు. జిల్లాలో కోటపల్లి, సర్పన్పల్లి ప్రాజెక్టుల వలన కొన్ని కుటుంబాలైనా ఆర్థికంగా వృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజ్ లను బిసి డి గ్రూపు నుండి బిసి ఎ గ్రూపులోకి మార్చే వరకు పోరాడుతామని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువత అన్ని రంగాలలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు చేయూత ఇచ్చేందుకు నా ఇంటి దగ్గరే ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశాను అన్నారు.

ఈ ప్రాంతం అభివృద్ధికి పలు విద్యాలయాలను స్థాపించానని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగం రాని పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో 104 మత్స్యకారుల సంఘాలు ఉన్నాయని అన్నారు. వారందరికీ పడవలు అందించి ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతామని అన్నారు. సాధించిన రాష్ట్రం వలన కల్వకుంట్ల కుటుంబం భూదాహం తీర్చుకొనుటకు సద్వినియోగం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటనని చెప్పిన కేసిఆర్ తన కుటుంబ ఆస్థులను కూడబెట్టుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ ఫవండేషన్ చైర్మన్ కనకయ్య, నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాస్కి గౌడ్, తాండూర్ మాజీ ఎమ్మెల్యే రమేష్, వికారాబాద్ మండల ఎంపిపి కామిడి చంద్రకళ, జనార్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి, ధారా సింగ్, సార రాములు ముదిరాజ్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమెంద్రరడ్డినే గెలిపించండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, జనవరి 22,ప్రజాపాలన: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేస్తున్న ప్రేమెంద్రరడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చిలుకూరి రమేష్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలు నోటిఫికేషన్ రాబోతుందని కార్యకర్తలు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు ఇస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా కూడా ఇంతవరకు ఇవ్వలేదని, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇంతవరకు కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా మోసగించిదన్నారు. అందుకు మనమందరం కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రథమ శ్రేణి ఓట్లతో మన అభ్యర్థిని గెలిపించాలని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కూడా ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఇస్తున్న నిధులును కూడా ప్రజలకు వివరించాలని , కార్యకర్తలు అందరు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. తెలంగాణలో 2023 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి నున్న రమేష్ ,బిజెపి మండల అధ్యక్షుడు సిరపురపు ప్రసాదు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రాజేష్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్ బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్, దర్శనాల కృష్ణయ్య,భూక్య శ్రీను , సిరిపురపు రాము, గోపాలరావు, పుల్లారావు, సుబ్బు పాల్గొన్నారు.



## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

పాలేరు నేలకొండపల్లి జనవరి 22 ప్రజాపాలన :ఖమ్మం జిల్లానేలకొండపల్లి మండల కేంద్రంలో పి ఎస్ ఆర్ సెంటర్ లో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు నిన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ శ్రీరామునికి భవ్యమైన దివ్యమైన గుడి నిర్మాణం కోసం యావత్ భారతదేశం 500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న టువంటి భారతీయులందరి కల సాకారం అయినటువంటి ఇప్పుడు భారతీయులందరూ గుడి నిర్మాణంలో భాగస్వాములవుతున్నారు సందర్భంలో వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా యూపీలో నిర్మాణం జరుగుతున్నటువంటి రాముల వారి గుడి తెలంగాణ నుంచి ఎందుకు నిధులు ఇవ్వాలి ఇక్కడ బిక్షం ఎత్తుకుంటున్నారు అని రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఆజ్ఞ మేరకే ఆ విధంగా మాట్లాడటం జరిగిందని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది కావున తక్షణమే ఆ మాటల్ని వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లో బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు అనంత్ ఉపేందర్ జిల్లా నాయకులు భవనాశి దుర్గారావు షరీఫుద్దీన్ కృష్ణారావు వెంకటేశ్వర్లు గోపి జ్ఞాన రత్నం వెంకటేశ్వర్లు శివ మర్రి శివ కోటి గంధం వంశీ హనుమంతరావు నెల్లూరి వీరబాబు పగిడి కత్తుల ముత్తయ్య ఆంజనేయులు భాగం రవి చెరుకుపల్లి వెంకట్ పాల్గొన్నారు

## మంత్రుల పర్యటన అడ్డుకుంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరెస్టు



పాలేరు నేలకొండపల్లి జనవరి 22 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు మరియు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ గారు నేలకొండపల్లి మండలం పర్యటన నిమిత్తం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల్ని శాంతియుతంగా ప్రజల సమస్యలపై నిరసన తెలియజేస్తున్న అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరెస్టు చేసిపోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు బచ్చల కూరి నాగరాజు , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జెర్రిపోతుల అంజని , నేలకొండపల్లి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చైనా నాయక్, కాంగ్రెస్ నాయకులు బోయిన వేణు , కందుల గుర్నాథం గారు, యువజన కాంగ్రెస్ నాయకులు పగిడి కత్తుల సుదర్శన్ , అనంత నాగేంద్రబాబు ఈ కార్యక్రమానికి సంఘీభావంగా మాజీ ఎంపీపీ సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు సంఘీభావం

## రెవెన్యూ శాఖలోనే వీఆర్వోలను నియమించా

**జిల్లా విఆర్ఒల సంఘం అధ్యక్షుడు కావలి వెంకటయ్య ముదిరాజ్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ): భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి వీఆర్వోలను రెవెన్యూ శాఖలో కొనసాగించాలని జిల్లా విఆర్వో ల సంఘం అధ్యక్షుడు కావలి వెంకటయ్య ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పౌసుమి బసుకు జిల్లా వీఆర్వోల సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సంబంధిత విషయాలను నుండి ప్రభుత్వ ఆర్డినెన్స్ ప్రకారం విఆర్వో లను విధులలో కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాతృత్వ శాఖ అయిన రెవెన్యూ శాఖలోనే రీ లొకేట్ చేయాలని సూచించారు. వీఆర్వోలను సీనియార్టీ ప్రకారం గా అన్ని అర్హతలు కలిగిన వారికి పదోన్నతి కల్పించాలన్నారు. ఇతర శాఖలలోనికి వెళ్లాలనుకునే వారికి సర్వీస్ కు ఇబ్బంది కలగకుండా ఆప్షన్స్ ఇవ్వాలన్నారు. వయోభారంతో బాధపడుతున్న వారికి వి ఆర్ ఎస్ అవకాశమిచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాలు 12 సంవత్సరాలు విధులు పూర్తి చేసుకున్న వారికి స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని వివరించారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న విఆర్వోలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల కార్యదర్శి రాజు, అసోసియేటెడ్ అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి దశరథం, సలహాదారులు సాయి రెడ్డి, గోపి. ఉపాధ్యక్షులు పద్మశ్రీ, కార్యదర్శి ప్రశాంతి, సహాయ కార్యదర్శి యు రాజు, సభ్యులు సత్యనారాయణ, కె అంజయ్య, డి అంజయ్య, జహంగీర్, విజయ్ కుమార్ రెడ్డి, సందీప్ కుమార్, బాలు, రాఘవేందర్ ఇతరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 15 వరకు వైకుంఠధామాలు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పౌసుమి బసు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ) : ఫిబ్రవరి15 వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో వైకుంఠదామాల నిర్మాణపు వనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని కొటాలగూడ గ్రామంలో పర్యటించి హరితహారం, నర్సరీ, వైకుంఠ ధామం, గ్రామ పంచాయతీ కార్యాలయం, మురికి కాలువలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ఫిబ్రవరి,15 వరకు వైకుంఠధామం పనులను పూర్తి చేయాలని లేకుంటే సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు చేవట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామల నిర్మాణపు పనులను చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్బంగా నర్సరిలో ప్లాస్టిక్ బ్యాగ్ లలో అధికారులతో కలసి విత్తనాలు నాటారు. నర్సరీలో పది వేల మొక్కలు నాటి అన్ని మొక్కలు బ్రతికేలా చూడాలన్నారు. గ్రామంలో వైకుంఠ ధామం నిర్మాణం పనులలో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు గ్రామంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించి నిర్మాణపు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. నిర్మాణపు పనులలో కొంత మంది అభ్యంతరాలను తెలిపినప్పటికి కలెక్టర్ సూచించిన అనువైన స్థలంలోనే నిర్మాణాలను చేపట్టాలని అధికారులు, సర్పంచ్ ను ఆదేశించారు. గ్రామంలో ఉన్న సమస్యలను కలెక్టర్ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వార్డ్ నెంబర్ 1, 2 లలో మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా అన్ని గృహాలకు జరగడం లేదని, అదనంగా మరికొన్ని విద్యుత్ వీధి దీపాలు అవసరమని అలాగే గ్రామంలోని ప్రధాన రహదారి బాగాలేనందున నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరగా, కలెక్టర్ స్పందిస్తూ నీటి సరఫరాకు అవసరమైన పనులు వెంటనే చేపట్టి త్రాగు నీరు అందరికి అందే విధంగా చూడాలని, అదనపు వీధి దీపాలు వెంటనే అమర్చాలని మిషన్ భగీరథ, విద్యుత్ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డు మరమ్మతు పనులకు అవసరమైన ఎస్టిమేట్లు తయారు చేసి కొత్త ఆర్థిక సంవత్సరంలో బిటి రోడ్డు నిర్మాణమునకు చర్యలు చేపట్టాలని పిఆర్మరమ్మతుల్చురులను ఆదేశించారు. గ్రామంలోని మురికి కాలువలను పరిశీలించారు. డ్యామేజ్ అయిన మురికి కాలువలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. జీపీ కార్యాలయ ఎదురుగా ఉన్న నల్లా నీటిని రోడ్లపై వృధాగా పోకుండా ఇంకుడు గుంతలో పడేటట్లు చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పనులను, ఉపాధి హామీ పనులు, తీర్మానం రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కృష్ణన్, ఈఈ/పిఆర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మాధవరెడ్డి, డిఎల్పిఒ అనిత, ఎంపిడిఒ సుభాషిణి, ఎంపిపి చంద్రకళ, గ్రామ కార్యదర్శి రమాదేవి, సర్పంచ్ రాములు నాయక్, ఉపసర్పంచ్ హన్ంతురెడ్డి, గ్రామ కార్యదర్శి రమాదేవి, వార్డు మెంబర్లలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మధిర, జనవరి 22, ప్రజాపాలన : తెలంగాణలో EWS రిజర్వేషన్ 10%అమలుకు ఆదేశించిన కేసీఆర్ గారికి మధిర మెయిన్ రోడ్ లోని వినాయకుని గుడి వద్ద అగ్రవర్ణాలకు సంబంధించిన ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు గారు, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి గారు, టిఆర్ఎస్ టౌన్ కమిటీ కనుమూరు వెంకటేశ్వరరావు గారు, పల్లపోతు ప్రసాద్ రావు గారు, కపిలవాయి జగన్ మోహన్ రావు గారు, చారు గుండ్ల నరసింహమూర్తిగారు, లిటిల్ హార్ట్స్ స్కూల్ అధినేత భువనగిరి నారాయణ రావు గారు, వంకాయలపాటి నాగేశ్వరరావు గారు, కురువెళ్ళ కృష్ణ గారు రెడ్డి , రెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షులు నందిగామ పురుషోత్తం, కోన జగదీష్, వేములపల్లి శ్రీనివాసరావు,నాళ్ళ భరణి, దొడ్డ మురళి, బొగ్గవరపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టులో విధుల బహిష్కరణ



మధిర, జనవరి 22, ప్రజాపాలన :సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మంత్రిప్రగడ సత్యనారాయణ గారు రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతిచెందిన వారి పవిత్ర ఆత్మకు నివాళులు అర్పిస్తూ , కోర్టు విధులను న్యాయవాదులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమంలో వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఫోన్ నంబర్ ఆధార్ నంబర్ తో లింక్ చేసుకోవాలి:జిల్లా అదనపి కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 ( ప్రజాపాలన ) : రేషన్ వినియోగదారులు తమ ఫోన్ నంబర్ ను ఆధార్ నంబర్ తో లింక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేషన్ దుకాణాలలో ఒకే బయోమెట్రిక్ యంత్రాన్ని వినియోగించడం వల్ల లబ్దిదారులకు కరోనా వైరస్ సోకే అవకాశం ఉందని గుర్తు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి మాసం నుండి ఓటిపి లేదా ఐరిస్ పద్ధతి ప్రకారం చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కరోనా వైరస్ తగ్గేంత వరకు రేషన్ సరుకులు ఓటిపి లేదా ఐరిస్ ద్వారానే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఇట్టి విషయాన్ని గుర్తించి తమ ఫోన్ నెంబర్ కు ఆధార్ అనుసంధానం లేకుంటే వెంటనే దగ్గరలోని మీసేవా కేంద్రానికి వెళ్లి ఆధార్ తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేయించుకోనాలని సూచించారు.

## నియోజక వర్గ సమితి ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి సబితా రెడ్డి వినతి పత్రం



మధిర, జనవరి 22, ప్రజాపాలన : బోనకల్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని కలిసి మధిర నియోజకవర్గం వర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారికి వినతి పత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మధిర డివిజన్ కార్యదర్శి కాసిం బాజీ గోవర్ధన్ సాయి తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

1: బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రహరీ గోడ నిర్మించాలని, ఒకేషనల్ కోర్సులు ఏర్పాటు చేయాలని

2: మధిర నియోజకవర్గ కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ఏర్పాటు చేయాలని .

3:బోనకల్ బనిగండ్లపాడు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుసంధానంగా సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ను మంజూరు చేయాలని.

4:మధిర నియోజకవర్గ కేంద్రంలో గిరిజన బాలుర బాలికల పోస్ట్ మెట్రిక్ వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని

5:మధిర మండలం మల్లారం గ్రామంలో మంజూరైన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని

6: నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని.

7: మధిర నియోజవర్గ వ్యాప్తంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని

8: బోనకల్ మండలం కేంద్రంలో బిసి బాలుర బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని.

9:మధిర సిరిపురం బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు శిథిలావస్థలో ఉన్నాయి కావున తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## కమ్మరాజుల కృష్ణ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన అన్న ఫౌండేషన్

మధిర, జనవరి 22, ప్రజాపాలన :నిన్న మధిర మార్కెట్ యార్డు సమీపంలో ఉంటూ వంట మాస్టర్ గా జీవనోపాధి చేస్తూ జీవనం సాగిస్తున్న లికమ్మ రాజుల కృష్ణ క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ నుండి మరణించగాలి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయాన్ని లిఅన్న ఫౌండేషన్ చైర్మన్ మేళం శ్రీనివాస్ యాదవ్లి గారికి తెలియజేయగా వెంటనే స్పందించి 25 కేజీల బియ్యం తో పాటుగా నిత్యావసర సరుకులనులి తాత్కాలికంగా పంపించారు. వారికి ఇరువురు చిన్నపిల్లలు ఉన్నందున లిగ్రేట్ ఇండియన్ యూత్లి సభ్యులు అయిన మేము వారి లివిద్య కు సహాయంలి అందించమని కోరగా అంగీకరించారు. ఈ సందర్భంగా లిమార్కెట్ యార్డ్ రోడ్డులో గల గ్రేట్ ఇండియన్ యూత్లి సభ్యులు అన్న ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములమవుతాం మీరు చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉంటున్నాయి అని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిగ్రేట్ ఇండియన్ యూత్లి సభ్యులు దారా నాగరాజు ద్వారా నాగార్జున భోగ్యం నాగరాజు మరియు అన్న ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## వంగవీడు లో రైతు సోదరులకు అన్న ఫౌండేషన్ సేవలు:ఐలూరు సత్యనారాయణ రెడ్డి

మధిర, జనవరి 22, ప్రజాపాలన :మధిర మండలం వంగవీటి గ్రామంలో రైతు సోదరులకు ఇబ్బందిగాలి ఉండి వ్యవసాయానికి ఆటం కలుగుతున్న పరిస్థితిని గమనించిన గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు లిశ్రీ ఐలూరి సత్యనారాయణ రెడ్డి గారులి పాలవాగు కుడికాలువ లిముళ్ళకంపలి త పెరిగి ఉన్న విషయాన్ని లిఅన్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మేళంలి కు తెలియజేయగా లివెంటనే స్పందించి జెసిబి ని ఏర్పాటు చేశారు. పాలవాగు కుడి కాలువ పనులనులి ఐలూరి సత్యం నారాయణ రెడ్డి భూక్య గోరియ బొగ్గుల ఉద్దం రెడ్డి కుక్క మోహన్ రావు శ్రీనివాస్ రెడ్డి సంఘపు నాగయ్య దర్శి పుల్లయ్య భూక్య బద్రు గ్రామ రైతులు దగ్గర ఉండి పనులు ప్రారంభిచారు. ఈ సందర్భంగా లిఐలూరు సత్యనారాయణ రెడ్డిలి గారు మాట్లాడుతూ లిసుమారు రెండు వందల మంది రైతులకులి ఉపయోగకరమైన ఈ పనికి జే సి బి ని పంపించిన లిఅన్న ఫౌండేషన్లి కు రైతు సోదరులు తరపున లిధన్యవాదాలులి తెలియజేశారు.

## మొబైల్ ఫోన్ వితరణ



మధిర, జనవరి 22, ప్రజాపాలన :శీలం పుల్లా రెడ్డి మెమోరియల్ డిగ్రీ , పీజీ కళాశాలలో ఎం.కామ్ చదువుచున్న మోదుగు శిరీష, (డేవిడ్ కూతురు,) మడుపల్లి గ్రామంలో ఆన్లైన్ క్లాసులు వినుటకు స్మార్ట్ ఫోన్ కొనగల ఆర్థిక స్థోమత లేదని తెలిసి, ఆ విద్యార్థినికి కళాశాల డైరెక్టర్ శీలం వెంకట రెడ్డి స్మార్ట్ ఫోన్ కొని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శీలం విశ్వేశ్వర రెడ్డి, ఫాకల్టీ మెంబెర్ వేల్పుల నాగరాజు ఉన్నారు.

## బీజేపీ పట్టణ కమిటీ ఆద్యర్యములో.. రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



మధిర, జనవరి 22, ప్రజాపాలన : బీజేపీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ పిలుపు నందుకుని మధిర బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ ఆద్యర్యములో,నిన్న కోరుట్ల, %ఎశ్రీఖ%. కల్వకుంట్ల విద్యాసాగరావు. హిందు ధర్మాన్ని కించపరుస్తూ, మాట్లాడిన విధానాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్య దిష్టి బొమ్మను ధగ్ధం చేయటము జరిగింది, ఈ కార్యక్రమములో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిలువేరు సాంబశివరావు గారు, బీజేపీ జిల్లా కార్యదర్శి, మార్సకట్ల స్వర్ణకర్ గారు, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు, రామిశెట్టి నాగేశ్వరావు గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు గారు, %ణతీ% మురళి కృష్ణారెడ్డి గారు, మాట్లాడుతు,రాష్టం లో ముఖ్యమంత్రి నుండి %ఎశ్రీఖ%, స్థాయి వరకు తెరాస నాయకులు, హిందు ధర్మాన్ని కించపరుస్తూ,హిందు దేవుళ్ళ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ, ప్రశ్నిస్తున్న వాళ్లపై అక్రమ కేసులు పెడుతూ, బయబంత్రులకు గురిచేస్తూన్నా,ఈ రాష్ట్ర ప్రభుత్యం, మొన్న కరీంనగర్ లో, దుబ్బాక లో , ఎన్నికల్లో మెజార్టీ హిందువులు, ఈ తెరాస ప్రభుత్యానికి బుద్ధి చెప్పిన సంగతి మర్చిపోయి, నిన్న, మీ %ఎశ్రీఖ% విద్యాసాగర్ గారు, మాట్లాడిన, వైఖరిని ఎండకాడుతూ. ఈరోజు దిష్టి బొమ్మను ధగ్ధం చేయటము జరిగింది, ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిలు, %దీ% రామకృష్ణ, %జూ% నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు, %చీ% జయపాలు, కోనా నరసింహారావు, సందీప్, ప్రభుదాస్, తదితరులు పాల్గున్నారు,

## ఏసీబీ కి పట్టుబడ్డ లేబర్ అసిస్టెంట్ కార్యాలయ ఉద్యోగి రబ్బానీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 22, ప్రజాపాలన: కొత్తగూడెంలోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రబ్బానీ 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి అడ్డంగా దొరికిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ములకలపల్లి మండలానికి చెందిన వెంకటేశ్వర్లు మేషన్ పని చేస్తూ ప్రమాదవశాత్తు గత సంవత్సరం మరణించాడు. దీనితో అతని భార్య రజిత కార్మిక శాఖ తరుపున రావాల్సిన ఆరు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కోసం కొత్తగూడెం లోని అసిస్టెంట్ లేబర్ కార్యాలయం నందు సంప్రదించగా ఇన్సూరెన్స్ రావాలంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసి తొలుత 30 వేలు ఇవ్వాలని తరువాత 70వేలు ఇవ్వాలని చెప్పాడు. దీనితో వెంకటేశ్వర్లు భార్య రజిత 15వేలు ఇస్తానని ఒప్పుకొని డబ్బులు లేక ఏసీబీని ఆశ్రయించి శుక్రవారం 15 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం కెమికల్ టెస్ట్ నిర్వహించారు. ఏసీబీ డిఎస్పీ మధుసూదన్ నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్బారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

# 67 ఏళ్ల వయసులో సిక్స్‌ప్యాక్



సిక్స్ ప్యాక్.. యువతరానికి అదొక కల. హీరోయిజం. దాని కోసం ఎన్నో కసరత్తులు చేస్తారు. 24 గంటలూ జిమ్‌లో తిష్ఠ వేస్తారు. కొందరికి అది తీరని కలగానే మిగిలిపోతుంది. కానీ... 67 ఏళ్ల వృద్ధుడు సిక్స్ ప్యాక్‌తో యువతను విస్మయానికి గురి చేస్తున్నారు. వారంలో ఆరు రోజులు జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ.. యువతరానికి మెలకువలు నేర్పుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఓల్డు బోయిన్‌పల్లి మల్లికార్జున్ నగర్‌కు చెందిన మందుల విజయ్‌కుమార్ వయసు 67 ఏళ్లు. ఈ వయసులోనూ సిక్స్ ప్యాక్ దేహ దారుఢ్యంతో ఆకట్టుకుంటున్నారు. కచ్చితమైన ఆహార నియమాలు పాటిస్తూ, ఆరు పదుల వయసు లోనూ చలాకీగా ఉంటున్నారు.

**జిమ్‌ల్లో విజయ్‌కుమార్...**

ఓల్డు బోయిన్‌పల్లిలో సుమారు 10కి పైగా జిమ్ములు ఉన్నాయి. అక్కడకు వచ్చే యువతకు, కోచ్‌లకు విజయ్‌కుమార్ అంటే తెలియవారు ఉండరు. ప్రతీ జిమ్‌లోనూ ఆయనకు సాదర స్వాగతం పలుకుతారు. జిమ్‌కు వచ్చే వారికి సూచనలు ఇవాలని కోరతారు. దీంతో వారంలో ఆరు రోజులు ఉదయం వేళలో ఆయన జిమ్‌ల్లోనే ఉంటారు. రెండు రోజులు వెయిట్ ట్రైనింగ్, మరో రెండు రోజులు శరీరం కింది భాగాన్ని బలోపేతం చేసేందుకు అతి కష్టమైన డక్ వాక్ (ఇది ఆర్మీ శిక్షణలో ఉంటుంది) చేస్తారు.

**చికెన్, మటన్‌లకు దూరం...**

విజయ్‌కుమార్ ఆహారం విషయంలో చాలా జాగ్రత్త వహిస్తారు. ఉదయం ఇడ్లీ, దోశ, చపాతి, మధ్యాహ్నం ప్లేట్‌మీల్స్ తీసుకుంటారు. రాత్రి కేవలం చపాతి, ఓ గ్లాసుపాలు తీసుకుంటారు. గతంలో చికెన్, మటన్ తీసుకున్నప్పటికీ ప్రస్తుతం వాటి జోలికి వెళ్లడం లేదు. వారంలో ఒక రోజు సీ ఫుడ్స్ తీసుకుంటారు. ఆకు కూరలు, కాయగూరలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

**22 ఏళ్ల నుంచే వ్యాయామం**

22 ఏళ్ల వయసు నుంచే వ్యాయామం మొదలు పెట్టిన విజయ్‌కుమార్ ఏనాడూ ఆపలేదు. దీంతో ఎప్పుడూ అనారోగ్యం పాలు కాలేదు. దీంతో ఈ వయసులోనూ సిక్స్ ప్యాక్‌తో ఆరోగ్యంగా, చలాకీగా ఉంటున్నారు.

**మంచి సింగర్ కూడా...**

సికింద్రాబాద్‌లో ఆటో రీబోరింగ్ వ్యాపారం నిర్వహించిన విజయ్‌కుమార్ ప్రస్తుతం ఆ బాధ్యతలను వారసులకు అప్పగించి సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. స్నేహ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఫంక్షన్లలో హార్ట్‌బీట్ మ్యూజిక్‌కు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ కుర్రకారును ఉ త్రూతలూగిస్తుంటారు. ఆయన మంచి సింగర్ కూడా. తల్లి ప్రేమను తెలిపే పాటను విజయ్‌కుమార్ పాడితే ప్రతి ఒక్కరూ తన్మయం పొందాల్సిందే.

**బాడీ బిల్డింగ్‌లో ప్రతిభ...**

ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్‌లో విజయ్‌కుమార్ 75, 80 కేజీల సీనియర్ విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించారు. తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

**కుటుంబ సభ్యులంతా క్రీడకారులే...**

ఆయన మెట్రిక్ కూడా పూర్తి చేయలేదు. అయినా అనర్గళంలా తెలుగు, ఇంగ్లిషు, హిందీ భాషల్లో మాట్లాడతారు. భార్య శారద కూడా భర్త దేహ దారుఢ్యాన్ని చూసి ముచ్చట పడుతుంటారు. పెద్ద కుమారుడు పవన్ జాతీయ స్థాయి స్విమ్మర్. చిన్న కొడుకు నవీన్ అంతర్జాతీయ స్విమ్మర్‌గా రాణిస్తున్నారు. కూతురు వాణి వాలీబాల్ జాతీయ క్రీడా కారిణిగా ఎన్నో అవార్డులు సాధించారు.

**వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వనందుకే జబ్బులు**

హీరో, హీరోయిన్‌లా ఉండాలనుకునే నేటి యువతీ యువకులు వ్యాయామం, ఆహారపు అలవాట్లలో అశ్రద్ధ వహిస్తున్నారు. వ్యాయామం చేయనందు వల్లే డయాబెటిక్, ఊబకాయం, గుండె జబ్బుల బాధితులు ఎక్కువగా ఉంటున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం ఎంతో అవసరం. నేను నిత్యం వ్యాయామం చేసన్తా జిమ్‌లలో, మీడియాలో యువతకు సూచనలు చేస్తుంటా.

– మందుల విజయ్‌కుమార్.

# జిమ్‌కు వెళ్తున్నారా!

ఒకప్పుడు కేవలం బాడీ బిల్డింగ్‌పై దృష్టి ఉన్నవాళ్లు మాత్రమే జిమ్‌కు వెళ్లేవాళ్లు. తర్వాతి కాలంలో బరువు తగ్గడం కోసం వర్కవుట్లు చేయడం మొదలైంది. ఇప్పుడు కాలేజ్ ఏజ్ వచ్చిన కుర్రాళ్లు చాలా మంది జిమ్‌కు సై అంటున్నారు. మెరుగైన శరీరాకృతి కోసం ఫుల్‌గా వర్కవుట్లు చేస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెరగడం కూడా యువతను జిమ్‌వైపు నడిపిస్తోంది. బాడీఫిట్‌గా ఉంచడంతో పాటు జిమ్‌కు వెళ్లేవాళ్లు మానసికంగా కూడా ఫిట్‌గా ఉంటున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయితే జిమ్‌కు వారం రోజులు వెళ్లినంత మాత్రాన తీరైన ఆకృతి రాదు. ఓపికగా వర్కవుట్స్ చేస్తుండాలి. అయితే చాలామంది జిమ్‌కు వెళ్లే తొలిరోజుల్లో ఉత్సాహంగా బయల్దేరుతారు. ఓ పదిరోజులు పోగానే డుమ్మాలు కొడుతుంటారు. ఇలాంటి వారు ఎన్ని నెలలు జిమ్‌కు వెళ్లినా ఫలితం అంతగా కనిపించదు. ఆరునెలల పాటు రెగ్యులర్‌గా వెళ్తేగాని బాడీ ఫిట్‌గా మారదని చెబుతున్నారు జిమ్ ట్రైనర్లు.

**డైట్ కంట్రోల్..**

ఎక్సర్‌సైజ్ పూర్తయ్యాక ఒక్కసారి నిస్సత్తువగా అనిపిస్తుంది. అందుకు కారణం వర్కవుట్స్ తర్వాత శరీరం కెలోరీలతో పాటు కొన్ని బలవర్ధకమైన పోషకాలను కోల్పోతుంది. అందుకే వ్యాయామం అయిపోయిన తర్వాత బాగా ఆకలిగా అనిపిస్తుంది. ఆకలిగా ఉందని మళ్లీ రుచికరమైన భోజనంతో పొట్టంతా నింపేస్తే..! బరువు తగ్గకపోగా పెరుగుతాం. జిమ్‌కు వెళ్లడం మొదలుపెట్టాక ప్రొటీన్స్ ఎక్కువగా ఉండే డైట్ ఫాలో అవ్వాలి.

# ఫిట్‌నెస్‌కి ఫిజియో



చక్రం తేలికగా తిరగాలంటే ఇరుసులో నూనె వేయాలి. అలాగే కండరాలు, కీళ్లు సమర్థంగా పని చేయాలంటే వాటిని సులువుగా కదల్చగలిగే ఫిజియోథెరపీ చేయాలి! ప్రమాదాలు, సర్జరీలు, వృద్ధాప్యం...ఇలా ఏదో ఒక దశలో మనకు ఫిజియోథెరపీ అవసరం అవుతుంది. దానితో కలిగే ప్రయోజనాలు, ప్రాధాన్యతలు ఇవే! ఉదయాన్నే మెడ నొప్పితో లేస్తాం. తల తిప్పాలంటే భరించలేనంత నొప్పి. పక్కకు తిరిగి చూడాలన్నా శరీరాన్నంతా కదిలించాల్సి వస్తుంది. నిద్రలో పట్టింది, నిద్రలోనే పోవాలనే ఉద్దేశంతో తల కింద దిండు లేకుండా పడుకోవటం లేదా నేల మీద పడుకోవటం లాంటి చిట్కాలు అనుసరిస్తాం. కానీ పట్టేసింది మెడ కాదు...మెడలోని కండరాలు. వాటిని వదులు చేస్తే నొప్పి తగ్గిపోతుంది. ఈ విషయం గ్రహించకుండా రోజుల తరబడి నొప్పిని భరిస్తాం. ఇలాంటప్పుడే ఫిజయోథెరపీని ఆశ్రయించాలి. నొప్పికి కారణమైన బిగుసుకున్న కండరాలను వదులు చేయటం, వాటిని బలపరచటం, కదలికలను పెంచటం ద్వారా నొప్పిని అదుపులోకి తెచ్చే వైద్య ప్రక్రియ ఫిజియోథెరపీ. పూర్వం తీసుకున్న ఆహారానికి తగిన వ్యాయామం శరీరానికి అందేది. దాంతో కండరాలు, ఎముకలు, కీళ్ల నొప్పులు వేధించేవి కావు. కానీ ఇప్పుడు ఎక్కువ సమయం కదలకుండా కూర్చునే జీవనశైలిని అనుసరిస్తున్నాం. దాంతో శరీరానికి తగినంత వ్యాయామం కొరవడి, రకరకాల నొప్పులు వేధిస్తుంటాయి. ఇలాంటప్పుడు ఎలాంటి వ్యాయామాలు చేస్తే నొప్పులు రాకుండా ఉంటాయో అలాంటి ఫిజికల్ ఫిట్‌నెస్‌ను అందిస్తుంది ఫిజియోథెరపీ.

కొన్ని సందర్భాల్లో వైద్యులు మందులతోపాటు ఫిజియో థెరపీని సూచిస్తారు. కానీ వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించం. నొప్పి అదుపులోకి రాగానే వైద్యులు సూచించినంత కాలం ఫిజియో థెరపీ చికిత్స తీసుకోం. అలాంటి వ్యాయామాల వల్ల పెద్దగా ఫలితం ఉండదని, మందులతోనే ఆరోగ్యం కుదుట పడుతుందనే అపోహతో వ్యాయామాలు మానేస్తాం. ఫలితంగా కొద్ది రోజుల్లోనే తిరిగి నొప్పి వేధించటం మొదలుపెడుతుంది. దాంతో తిరిగి వైద్యుల దగ్గరికి పరుగెత్తుతాం! నిజానికి ఫిజియోథెరపీది వైద్య చికిత్సలో ఎంతో కీలకమైన పాత్ర. ఫిజియోథెరపీ సూత్రం ఇదే!

ఫ్రీక్వెన్సీ, ఇంటెన్సిటీ, టైప్ అండ్ టైమ్....ఫిజియోథెరపీ సూత్రం. ఎంత తరచుగా, ఎంత తీవ్రతతో, ఎలాంటి వ్యాయామం, వారంలో ఎన్ని సార్లు చేయాలనేది వ్యక్తి వయసు, సమస్య, నొప్పి ఆధారంగా నిర్ణయిస్తారు. శరీర తత్వాన్ని బట్టి, సామర్థ్యాన్ని బట్టి చేయతగిన వ్యాయామాన్ని ఫిజియోథెరపిస్టులు నిర్ణయిస్తారు. దీన్లో ఆక్వాటిక్, ఏరోబిక్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్...ఇలా ఎన్నో రకాల వ్యాయామాలుంటాయి.

**సమస్యను బట్టి చికిత్స**

ఎముకలు, కండరాలు, నరాల సంబంధ సమస్యలు, పిల్లలు, స్త్రీల సమస్యలు, వృద్ధులు, హృద్రోగులు, క్రీడాకారులు...ఇలా రకాన్ని బట్టి ఫిజియోథెరపీలో కూడా రకరకాల పద్ధతులు అనుసరిస్తారు.

ఎముకల నొప్పులు: కీళ్ల మార్పిడి తర్వాత కీళ్లు సక్రమంగా, త్వరగా, తేలికగా పని చేయాలంటే సర్జరీకి ముందే కీళ్లకు సంబంధించిన కండరాల పటుత్వాన్ని ఫిజియోథెరపీతో పెంచుకోవాలి. అలాగే సర్జరీ తర్వాత శరీరంలో వచ్చే మార్పులు, నొప్పుల గురించి ముందుగానే ఫిజియోథెరపిస్టులు వివరించి, వాటిని అదుపులోకి తెచ్చుకోగలిగే ముందు జాగ్రత్తలను సూచిస్తారు.

కండరాలు నలిగిపోయినప్పుడు: ప్రమాదాల్లో ఎముకలతోపాటు, కండరాలు నలిగిపోతాయి. ఇలాంటప్పుడు కండరాలను కలిపి ఉంచే టెండాన్‌లు తెగిపోతాయి. వీటిని సరిచేయటం కోసం టెండాన్ ట్రాన్స్‌ఫర్ అనే సర్జరీ చేస్తారు. అయితే సర్జరీ తర్వాత కండరాలను పూర్వంలా సమర్థంగా పని చేయించాలంటే, సర్జరీకి ముందే 'ప్రీ సర్జికల్ టెండాన్ ట్రైనింగ్' తీసుకోవలసి ఉంటుంది.

నరాల సంబంధ సమస్యలు: వెన్ను సంబంధ ప్రమాదాలు, పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్థుల నాడీ సంబంధ సమస్యలను కూడా ఫిజియోథెరపీతో అదుపులోకి తేవొచ్చు. వాళ్లకు శరీరాన్ని కదలించటంలో ఇబ్బంది ఉందా? నిలబడినప్పుడు లేదా నడిచేటప్పుడు ఇబ్బంది ఉంటోందా? నడిచేటప్పుడు బ్యాలెన్స్ చేసుకోలేకపోతున్నారా?...ఇలా సమస్య ఆధారంగా వాటిని సరిదిద్దే వ్యాయామాలు ఫిజియోథెరపీలో ఉంటాయి.

హృద్రోగులు: గుండెపోటు వచ్చినప్పుడు, మధుమేహం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి అవయవాలు చచ్చుబడినప్పుడు ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగపడుతుంది. చచ్చుబడిన కండరాల్లో కదలికలు పెంచే వ్యాయామాలను ఎంత సమర్థంగా చేయగలిగితే, ఫలితం అంత మెరుగ్గా ఉంటుంది.

కార్డియో పల్మనరీ: బైపాస్ సర్జరీ చేసిన తర్వాత తలెత్తే శారీరక ఇబ్బందులను అధిగమించటానికి, కుట్లు వేసిన ప్రదేశంలో నొప్పి తగ్గటానికి ఫిజియోథెరపీలో వ్యాయామాలున్నాయి. అలాగే ఛాతీ మీద ఒత్తిడి పడకుండా దగ్గటం ఎలా? అనే సులభ చిట్కాలు కూడా ఫిజియోథెరపిస్టులు నేర్పిస్తారు. బైపాస్ లేదా ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగినప్పుడు ఛాతీ నొప్పి తట్టుకోవటం కోసం తప్పుడు శరీరాకృతికి అలవాటు పడతారు. ఫలితంగా ఇతరత్రా నొప్పులు మొదలవుతాయి. ఈ నొప్పులకు తోడు పడుకోవటం, కూర్చోవటం గురించి కూడా వీళ్లకు ఎన్నో అనుమానాలుంటాయి. వీటన్నిటికీ ఫిజియోథెరపీలో పరిష్కారాలున్నాయి.

ఉబ్బసం రోగులు: ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు ఊపిరి పీల్చుకోవటంలో ఇబ్బందులుంటాయి. వీరు లోపలికి పీల్చుకున్న గాలి పూర్తిగా బయటకు రాదు. గాలి ఇన్‌పుట్, ఔట్‌పుట్‌లో తేడాలుంటాయి. ఇందుకు కారణాల్ని కనిపెట్టి, నడుము పైభాగాన్ని దృఢపరిచే వ్యాయామాలతోపాటు, బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు చేయించి ఉబ్బసం ఇబ్బందులను అధిగమించేలా చేయొచ్చు. సాధారణంగా ఉబ్బసం రోగులు ఆయాసపడుతూ ఉంటారు. ఇందుకు కారణం ఊపిరి తీసుకుని వదలటానికి అవసరమైన కండరాలను కాకుండా పక్కనున్న కండరాలను వాడటమే! ఇలాంటప్పుడు ఫిజియోథెరపీ ద్వారా గాలి పీల్చుకుని, వదలటానికి అవసరమైన కండరాలను ఎలా ఉపయోగించాలో ఫిజియోథెరపిస్టులు శిక్షణ ఇస్తారు. ఊపిరి అందక కుంగిపోయి నడుస్తూ ఉంటారు. దీని వల్ల ఇతరత్రా శరీరాకృతి సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి ఉబ్బసం రోగుల శరీర భంగిమను కూడా సరి చేయాల్సి ఉంటుంది. అలాగే ఊపిరితిత్తుల్లోని తెమడ సులువుగా బయటకు వచ్చే భంగిమలను కూడా ఫిజియోథెరపీలో తెలుసుకోవచ్చు.

క్రీడాకారులు: క్రీడల్లో తగిలే గాయాలు, బెణుకులు, కండరాలు పట్టేయటం లాంటి సమస్యలకు కూడా ఫిజియోథెరపీ ఒక్కటే పరిష్కారం. టెన్నిస్ క్రీడాకారులకు వచ్చే టెన్నిస్ ఎల్బో లాంటి సమస్యకూ ఫిజియోథెరపీలో పరిష్కారాలున్నాయి.

మెదడు ఎదుగుదల లేని పిల్లలు: డౌన్స్ సిండ్రోమ్, సెరెబ్రల్ పాల్సీ, డిలేయ్‌డ్ మైల్ స్టోన్స్(ఫిట్స్, తీవ్రమైన వ్యాధుల వల్ల ఎదుగుదలలో లోపాలు)...ఈ సమస్యలున్న పిల్లలకు ఫిజియోథెరపీ తోడ్పడుతుంది. కొంతమంది పిల్లలు మోకాళ్ల మీద పాకే దశ లేకుండానే లేచి నిలబడే ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఇంకొంతమంది కూర్చునే దశకు చేరుకోవటానికి ఎక్కువ సమయం తీసుకుంటారు. ఇలాంటప్పుడు ఆ దశల్లో తోడ్పడే కండరాలకు వ్యాయామాన్ని అందించే యాక్టివిటీస్ చేయించటం లాంటివి ఫిజియోథెరపీలో ఉంటాయి.

సెడెంటరీ లైఫ్ స్టయిల్: ఎక్కువ సమయంపాటు కంప్యూటర్ల ముందు కూర్చుని పని చేసేవాళ్లకు అరచేతులకు సంబంధించిన 'కార్పెల్ టన్నెల్ సిండ్రోమ్', ఎక్కువ సేపు నిలబడే వృత్తుల్లో ఉండేవాళ్లకు 'ప్లాంటార్ ఫాసియైటిస్' మొదలైన సమస్యలు వేధిస్తాయి. వీటినీ ఫిజియోథెరపీతో సరిదిద్దవచ్చు.

# గెట్ ఫిట్.. ఈజీ టిప్స్!

ఈ గజి'బిజీ' షెడ్యూల్లో ఈజీగా ఫిట్‌గా మారిపోవడానికి చాలామంది ప్రయత్నిస్తూ ఉంటారు. అలాంటి వారి కోసం ఫైవ్ ఈజీ టిప్స్!

ప్రతిరోజూ ఒక్కరే వాకింగ్‌కు వెళ్లడానికి బద్ధకంగా ఉంటే మీకు తోడొచ్చే కుటుంబసభ్యులు...ఆఖరికి పెంపుడు కుక్కను తీసుకెళ్లినా ఓకే. అనవసరమైనా ఆలోచనలను తరిమేసి పొద్దుటే పాజిటివ్‌గా ఆలోచించండి. రోజూ ఉదయాన్నే దాన్ని షికారుకు తీసుకెళ్లండి. పైగా ఏవైనా బాధలుంటే, అవి కూడా నెమ్మదిగా మైండ్‌ను ఖాళీ చేసేస్తాయి. దాంతో శారీరకంగానే కాకుండా మానసికంగానూ ఫిట్‌గా ఉంటారు.

టీవీ చూస్తూ ఏదో ఒకటి తినడం ఆపి, టీవీ చూస్తూ వ్యాయామాలు చేయండి. అదేంటి మరి ప్రోగ్రాం మిస్ అయిపోతాం కదా అని మీరు అనుకోవచ్చు. సింపుల్‌గా బ్రేక్ వచ్చినప్పుడల్లా ఎక్సర్‌సైజ్‌లు చేయండి చాలు.

ఎప్పుడూ అవే ఎక్సర్‌సైజ్‌లా! కొత్తగా ఈసారి సీజన్‌కు తగ్గట్టూ మీ వ్యాయామాల షెడ్యూల్‌ను కూడా మార్చుకోండి. ఎండాకాలంలో స్విమ్మింగ్, టెన్నిసలాంటివి నేర్చుకోండి. చలికాలంలో మీకు నచ్చిన డ్యాన్స్ నేర్చుకోండి.. వీటి వల్ల క్యాలరీలు ఎక్కువగా ఖర్చయి, తక్కువకాలంలోనే ఫిట్‌గా అవుతారు.

మొదటి రోజునుంచే వ్యాయామాలతో శరీరాన్ని ఎక్కువ శ్రమ పెట్టకూడదు. నెమ్మదిగా వ్యాయామాల మోతాదును పెంచుకుంటూ వెళ్లాలి. అప్పుడే ఫిట్‌నెస్ బ్యాలెన్స్‌డ్‌గా ఉంటుంది. లేకపోతే ప్రతిసారి వ్యాయామం మూణ్ణాళ్ల ముచ్చటే!

అపార్ట్‌మెంట్ కల్చర్ కారణంగా ఎక్కడికెళ్లినా లిఫ్ట్ తప్పనిసరి. ఆఫీసుల్లో కూడా అంతే. అయితే ప్రతిసారి లిఫ్ట్ కాకుండా ఉదయం, సాయంత్రం ఒకసారి వీలున్నప్పుడల్లా మెట్ల మీద నడవడం మంచిది. ఇలా చేస్తే



# ప్లస్ సైజ్ యోగా గురు

ప్లస్ సైజులో (బాగా లావుగా) ఉన్నవారు యోగాసనాలకు పనికిరారా? శరీరం వారి అదుపులో లేనప్పుడు యోగాసనాలు ఎలా చేస్తారు? అలాంటప్పుడు యోగాసనాలనే శరీరానికి తగ్గట్టుగా మలుచుకుంటే... ఈ ఆలోచనే భారీకాయంతో బాధపడుతున్న 34 ఏళ్ల డాలీసింగ్‌ను పాపులర్ చేసింది. ఇప్పుడంతా ఆమెను 'ప్లస్ సైజ్డ్ ఇంటర్నెట్ యోగా క్వీన్'గా పిలుస్తున్నారు. అంతేకాదు... తాజాగా న్యూఢిల్లీలో నిర్వహించిన 'అమెజాన్ ఇండియా ఫ్యాషన్ వీక్'లో డాలీసింగ్ ర్యాంప్‌వాక్ చేసి భారీకాయులకు ఆదర్శంగా నిలిచారు. 'యోగా'లో సరికొత్త ట్రెండ్ సృష్టించిన డాలీసింగ్ 'యోగా క్వీన్'గా ఎలా మారిందో... ఆమె మాటల్లోనే...

భారీకాయులు యోగాసనాలు చేస్తుంటే ప్రోత్సహించకుండా, 'నువ్వు ఏనుగులా, ఎలుగుబంటిలా ఉన్నావు' అని వెకిలి కామెంట్లు చేసే మగవాళ్లు మనదేశంలో ఎక్కువగా కనిపిస్తారు. మొదట్లో ఇంటర్నెట్‌లో ఆ కామెంట్లు చూసి బాధపడినప్పటికీ ఆ తర్వాత వాటిని పట్టించుకోవడం మానేశా. కొన్నేళ్ల క్రితం... కాలి మడమనొప్పితో ఎక్కడికీ వెళ్లలేకపోయేదాన్ని. డాక్టర్లు బరువు తగ్గించుకోమని, రెగ్యులర్‌గా నడవమని చెప్పేవారు. ఉదయం పూట నడుద్దామని ప్రయత్నిస్తే భరించరాని బాధ. అయినా సరే శారీరకంగా బలంగా ఉండేందుకు జుంబా, రన్నింగ్ చేస్తుండేదాన్ని. చేయలేనని అన్నారు!

ఒకరోజు అనుకోకుండా యోగా క్లాసుకు హాజరయ్యాను. లావుగా ఉన్న నాతో యోగాసనాలు వేయించడం ఆ టీచర్‌కూ ఒకవిధంగా కొత్త అనుభవమే. యోగాసనాలకు అనుగుణంగా నా చేతులు, కాళ్లు బాగా మడిచి, నాతో ఆసనాలు వేయిస్తూ ప్రోత్సహించారు. ఒకరు మనల్ని ప్రోత్సహిస్తున్నారంటే ఎక్కడలేని ఉత్సాహం వస్తుందంటారు కదా... అది నిజమనిపించింది ఆ క్షణంలో నాకు. అలా నాలుగు నెలల పాటు ఒక యోగా గురువు దగ్గర నా శరీరాన్ని ఆసనాలకు అనుగుణంగా మార్చుకోగలిగాను. అయితే ఆ తర్వాత వచ్చిన గురువు నన్ను నిరుత్సాహపరచడం మొదలెట్టాడు. భారీకాయంతో ఉన్నవాళ్లు యోగాసనాలు చేయలేరని అనేవారాయన. దాంతో నాలాంటి వారికి యోగాసనాలు నేర్పించడానికి ఎవరూ ముందుకురారని ఫిక్సయ్యాను.

**వీడియోలే గురువులు...**

ఇంటర్నెట్‌లో యోగాకు సంబంధించిన వీడియోలను డౌన్‌లోడ్ చేసుకుని స్వంతంగా సాధన చేయడం ప్రారంభించా. ఆ వీడియోలన్నీ నాకు ఒక్కో గురువులాగా అనిపించాయి. అప్పటి నుంచి వారంలో ఐదారు సార్లు యోగ సాధన చేయడం ప్రారంభించా. ఒక్కో సెషన్ 75 నిమిషాలుంటుంది. ఎక్కడికెళ్లినా యోగామ్యాట్ తీసుకువెళ్లడం అలవాటయ్యింది. క్రమంగా యోగాసనాల్లోని మూలసూత్రాలను వదలకుండా వాటికి తగ్గట్టుగా నా శరీరాన్ని మలుచుకోవడం మొదలెట్టాను. ఇప్పుడు ఇంటర్నెట్‌లో నా యోగా వీడియోలు పోస్ట్ చేస్తూ వస్తున్నాను.

**ఔట్‌డోర్‌లోనే ఎందుకంటే...**

ఇంటర్నెట్‌లో నా వీడియోలు చూసి చాలామంది 'ఎలాంటి డైట్ తీసుకుంటార'ని అడుగుతుంటారు. ప్రత్యేకంగా డైట్ అంటూ ఏమీ ఫాలో అవ్వను. సాధ్యమైనంతవరకు



హోమ్‌ఫుడ్‌కు ప్రాధాన్యం ఇస్తా. ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంటా. బీహార్‌లో పుట్టి, బెంగాల్‌లో పెరిగాను కాబట్టి అక్కడి సత్తూ, చేపలకూర ఇష్టంగా తింటా. భోజనంలో కూరగాయలు ఎక్కువగా తీసుకుంటా. ఒక యూత్‌ఛానల్‌కు ప్రోగ్రామింగ్ హెడ్‌గా పనిచేస్తున్నా. ఔట్‌డోర్‌లకు వెళితే... ఫుడ్ విషయంలో కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటిస్తా. ఇంటర్నెట్‌లో నా వీడియోలు చూసి కొందరు అందాల ప్రదర్శన చేస్తున్నానని కామెంట్ చేస్తారు కానీ శరీరాన్ని దుస్తులతో పూర్తిగా కప్పేసుకుని యోగా చేయరు కదా! అలాగే ఔట్‌డోర్‌లో యోగా చేయడం ఎందుకనే కామెంట్లు కూడా చూశాను. ముంబయిలో నేనుండే స్టూడియో అపార్ట్‌మెంట్‌లో బాగా ఉక్కపోతగా ఉంటుంది. అందుకే ఒకరోజు యోగామ్యాట్, స్పీకర్స్, ల్యాప్‌టాప్ తీసుకుని పార్క్‌లో యోగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించా. దాంతో వాకింగ్ వచ్చిన చాలామంది నా యోగాసనాలు చూసి అభినందిస్తూనే, 'వెన్నునొప్పి ఉంది... ఎలాంటి ఆసనం వేయాలి?', 'మెడనొప్పి ఉంది. సలహా చెప్పండి' అనేవారు. దాంతో అలాంటివారి కోసం నా యోగాసనాలన్నింటినీ ఇంటర్నెట్‌లో పెట్టాలనే ఆలోచన వచ్చింది. ఇంటర్నెట్‌లో వాటిని చూస్తున్నవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతూనే ఉంది. నేను పాపులర్ అవుతున్నానని అనేకన్నా, ప్లస్ సైజ్‌లో ఉన్నవారెందరికో ఉత్సాహాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది.

నా దృష్టిలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరమే. లావుగా ఉన్న వారు యోగాకు పనికిరారు అనుకోవడం తప్పని ఇప్పటికే రుజువు చేశాను. యోగా శారీరకంగా బలవంతుల్ని చేసన్తానే మానసికబలంగా మారుతుంది. వయసును కూడా మరిపిస్తుంది. 34 ఏళ్ల వయసులో కూడా నా శరీరాన్ని ఫ్లెక్సిబుల్‌గా మలుచుకోగలుగుతున్నానంటే అదంతా యోగా పుణ్యమే కదా!

# సినిమాసోన్ని

## కృష్ణ కృష్ణ.. పుట్టినరోజున ఆ బికినీ షోలేమిటో?




బాలీవుడ్ కండల హీరో టైగర్ ష్రాఫ్ సోదరి కృష్ణ ష్రాఫ్ అన్నలానే పర్ఫెక్ట్ జిమ్నాస్ట్ అన్న సంగతి తెలిసిందే. నిరంతరం జిమ్ లో గంటల తరబడి కసరత్తులు చేస్తూ అన్న టైగర్ తోనే పోటీపడుతుంది. ఇక మరో కండరగండడు ఎబాన్ తో డేటింగ్ కూడా చేసింది. బాలీవుడ్ హాటెస్ట్ గాళ్స్ జాబితాలో ఉన్న కృష్ణ ష్రాఫ్ పర్ఫెక్ట్ టోన్డ్ ఫిట్ బాడీతో ఫ్యాన్స్ కి అదిరిపోయే ట్రీటిస్తుంది. ఇంతకుముందు కృష్ణ బికినీ బీచ్ సెలబ్రేషన్స్ .. బోయ్ ఫ్రెండ్ తో బెడ్ రూమ్ రొమాన్స్ కి సంబంధించిన ఫోటోలు అంతర్జాలాన్ని షేక్ చేశాయి. తాజాగా తన 28వ బర్త్ డే జరుపుకుంటున్న వేళ కృష్ణా ష్రాఫ్ ఓ సెల్ఫీని సోషల్ మీడియాలో షేర్ చేయగా అది క్షణాల్లో అంతర్జాలం లో వైరల్ అయిపోయింది. ఇందులో ఆల్మోస్ట్ బికినీ లో కనిపించిన కృష్ణ తన కండలు తిరిగిన శరీరాన్ని బయల్పరిచింది. ఇక ఆ ఒంటిపై టాట్యూలన్నీ హైలైట్‌గా కనిపిస్తున్నాయి. గురువారం నాటికి 28 ఏళ్లు. బర్త్ డే వేళ బికినీలో తన మెరిసే ఆబ్స్ సెక్సీ ఫోటోను షేర్ చేసింది. ఈ ఫోటోలో కృష్ణ ష్రాఫ్ ఒక గదిలోని అద్దం ముందు సెల్ఫీ క్లిక్‌చేస్తూ కనిపించింది. 28 నాకు.. బాగా కనిపిస్తోంది. ఎ బర్త్డే సూట్ అంటూ వ్యాఖ్యను జోడించింది. ఈ ఫోటోపై టైగర్ ష్రాఫ్ మాజీ గాళ్ ఫ్రెండ్‌దిశా పటానీ వరుసఫైర్ ఎమోజీలను జోడించింది. నా అందమైన కుమార్తెకు పుట్టినరోజు శుభాకాంక్షలు... ప్రతి కోణంలోనూ అందంగా ఉన్నావు... నేను నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తున్నాను.. అంటూ కృష్ణ ష్రాఫ్ తల్లిగారైన అయేషా ష్రాఫ్ ఎమోషన్‌కి గుర య్యారు.ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండు. మీ తదుపరి సెలవుదినం జీవితంలో ఎక్కడ ఉండాలో మాత్రమే మీరు నొక్కి చెప్పవచ్చు.. అంటూ టైగర్ ష్రాఫ్ తన పోస్ట్‌లో రాశారు. కృష్ణ ష్రాఫ్ 2019 లో బోయ్ ఫ్రెండ్ ఎబాన్ హయామ్స్ నుంచి విడిపోయారు. గత నెలలో కృష్ణ ష్రాఫ్ తన .. చెఫ్ నుస్రెట్ గోక్సే అకా సాల్ట్ బే చిత్రాన్ని తన రెస్టారెంట్ నుండి పోస్ట్ చేసి.. దానికి ఆసక్తికర శీర్షికను పెట్టారు. బే సమయం అంటూ.. ఆమె పోస్టు స్పందిస్తూ సిడ్నీలో నివసించే ఎబా న్ హైమ్స్ ఇలా వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఆ జంట కొన్ని వారా ల్లోనే విడిపోయారు. నవంబరులో కృష్ణ ష్రాఫ్ తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో ఎబాన్ హైమ్స్‌తో విడిపోతు న్నట్లు ప్రకటించారు. ఆమె ఇన్స్టా గ్రామ్ ఫీడ్ నుండి ఎబాన్ పోస్ట్ లను తొలగిం చింది. దయచేసి నన్ను ఎబాన్ తో కలపొద్దు.. మేము ఇకపై కలిసి లేము అని అభిమానులకు వెల్లడించింది.

## పడి లేచిన వాడితో పందెం.. చాలా ప్రమాదకరం..!





టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య ప్రస్తుతం ఆర్చరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా "లక్ష్య" లో నటిస్తున్న విషయం తెలిసిందే. శౌర్య కెరీర్లో 20వ చిత్రంగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ కి ధీరేంద్ర సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సోనాలి నారంగ్ సమర్పణలో వెంకటేశ్వర సినిమాస్ మరియు నార్త్ స్టార్ ఎంటెర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై నారాయణ్ దాస్ కె నారంగ్ - పుష్కర్ రామ్మోహన్ రావు - శరత్ మరార్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లక్ష్య' ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నేడు శుక్రవారం నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ని చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'చాలా మందికి ఆడితే గుర్తింపు వస్తుంది.. కానీ ఎవడో ఒకడు పుడతాడు.. ఆటకే గుర్తింపు తెచ్చేవాడు' అని జగపతి బాబు చెప్పే డైలాగ్ తో టీజర్ ప్రారంభమైంది. పార్థు పాత్రలో నటించిన శౌర్య.. ఆర్చరీ ఆటకు గుర్తింపు తేవడం.. ఆర్చరీకి దూరం అవ్వడం.. మళ్ళీ తన లక్ష్యం కోసం పోరాడటం వంటివి ఇందులో చూపించారు. 'పడి లేచిన వాడితో పందెం వేయడం చాలా ప్రమాదకరం' అంటూ వచ్చి న 'లక్ష్య' టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో శౌర్య కండలు తిరిగిన దేహంతో కనిపించడంతో పాటు విభిన్న గెటప్స్ లో కనిపిస్తున్నాడు. ఇందు లో శౌర్య కి జోడీగా కేతిక శర్మ నటిస్తోంది. 'లక్ష్య' ఇండియాలో ఆర్చరీ నేపథ్యంలో రూపొందుతున్న మొట్ట మొదటి సినిమా. ఈ చిత్రానికి కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## ఎన్టీఆర్30' అయ్యే వరకు రామ్ ఆగుతాడా ఏంటీ?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా రూపొందిన 'రెడ్' సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాకు పర్వాలేదు అన్నట్లుగా వసూళ్లు నమోదు అయ్యాయి. రెడ్ సినిమా పూర్తి అయ్యి చాలా కాలం అయ్యింది. లాక్ డౌన్ టైమ్ లో చాలా ఫ్రీ టైమ్ దొరికింది అయినా కూడా రామ్ కొత్త సినిమాకు కమిట్ అయిన దాఖలాలు కనిపించడం లేదు. ఆయన మనసులో త్రివిక్రమ్ మూవీ ఉందని దాని కోసం వెయిట్ చేస్తున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. స్రవంతి రవికిషోర్ అంటే త్రివిక్రమ్ కు చాలా గౌరవం అనే విషయం తెల్సిందే. ఆ గౌరవంతో రామ్ తో ఒక సినిమాను త్రివిక్రమ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రామ్ మాట్లాడుతూ చర్చలు జరుగుతున్నాయని కూడా అన్నాడు. త్రివిక్రమ్ కు ఇప్పటికే ఎన్టీఆర్ 30 కమిట్ మెంట్ ఉంది. ఆ సినిమా పూర్తి అవ్వడానికి కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. ఆలోపు రామ్ మరో సినిమాను చేసేసి త్రివిక్రమ్ కోసం రెడీగా ఉండవచ్చు. కాని రామ్ ఆలోచన చూస్తుంటే కాస్త గ్యాప్ తీసుకుని డైరెక్ట్ గా త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయాలని భావిస్తున్నట్లుగా అనిపిస్తుంది. మరో సినిమా కమిట్ అయితే కాస్త అటు ఇటు అయ్యి త్రివిక్రమ్ అడిగిన సమయంకు డేట్లు ఇవ్వలేకుంటే మళ్లీ ఆయన ఎదురు చూడాల్సి వస్తుంది లేదంటే మొత్తం ప్రాజెక్ట్ పక్కకు వెళ్లిపోయే అవకాశం ఉంది. ఈ కారణాల వల్ల రామ్ ప్రస్తుతానికి కొత్త సినిమా ఆలోచన చేయడం లేదు. మళ్లీ త్రివిక్రమ్ తో చర్చించిన తర్వాత ఏమైనా తన నిర్ణయంలో మార్పు చేసుకుంటా డేమో చూడాలి. ఎన్టీఆర్ 30 మూవీ ఖచ్చితంగా ఈ ఏడాది చివరివరకు పట్టే అవకాశంఉంది. కనుక వచ్చే ఏడాది వర కు రామ్ ఖాళీగానే ఉంటాడా లేదం టే మరో దర్శకుడితో కమిట్ అయ్యి ఆ తర్వాత త్రివిక్రమ్‌దర్శకత్వంలో సినిమాను తీసుకుంటాడా అనేది చూడాలి.

## మిల్కీ టోన్డ్ బాడీ వెనక టాప్ సీక్రెట్స్ లీక్



మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా శ్రీ అనే సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టింది. దాదాపు దశాబ్దంన్నర కెరీర్ ముగిసింది. ఈ జర్నీ అలా విజయవంతంగా కొనసాగుతూనే ఉంది. ఏజ్ పెరిగే కొద్దీ అవకాశాలు తగ్గుతాయి. కానీ అందుకు రివర్సులో తమ్మూ వరుసగా క్రేజీ అవకాశాల్ని అందుకుంది. 30 ప్లస్ ఉన్నా ఇప్పటికీ అదే పాలనురుగు దేహశిరులతో టోన్డ్ మిల్కీ అందాలతో యూత్ ని అదే పనిగా ఊరిస్తోంది. అయితే ఇంతందం వెనక అసలు రహస్యం ఏమిటి? అన్నది ఆరా తీస్తే తెలిసిన సంగతులివీ.. తమన్నా నిరంతరం జిమ్ లో గంట పైగానే శ్రమిస్తుంది. ఇదిగో ఇలా లైట్ వెయిట్ జిమ్ చేస్తుంది. డంబెల్స్ తక్కువ బరువులు ఉన్నవి పదే పదే రిపీటెడ్ గా చేస్తుంది. దాని వల్ల టోన్డ్ లుక్ ఎక్కడా మిస్సవ్వదు. వామప్ ఎక్సర్ సైజులతో పాటు హెవీ వెయిట్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. మంచి నీళ్లు తాగడం... తేలికగా జీర్ణమయ్యే ఆహారం తినడం కూడా ఇందులో ఒక భాగం. ఇక శరీర కాంతి మిస్సవ్వకుండా మేకప్ పరమైనవి ఖరీదైన ఉత్పత్తులనే కొనుగోలు చేస్తుంది. ఇక మేకప్ మేన్‌కి మెయింటెనెన్స్‌కి లక్షల్లోనే ఖర్చు చేస్తుంది. ఇన్ని రహస్యాలు లీకయ్యాక దీనిని ఫాలో చేస్తే తప్పేమీ కాదు సుమీ! మిల్కీ అందా లతో టోన్డ్ బాడీతో నిగనిగలాడాలంటే ఆమాత్రం శ్రమించక తప్పదు. గోపీచంద్ సరసన సీటీ మార్.. అనే చిత్రంలో నటిస్తున్న తమన్నా వరుసగా పలు చిత్రాలకు కమిటైంది. ఇటీవలే ఆన్ లొకేషన్ తమన్నా బస్ ని నడిపి షాకిచ్చిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఎస్.ఎం.ఎస్ ట్రావెల్ బస్సు నడిపిస్తున్న వీడియో వైరల్ అయ్యింది. తమన్నా ఈ చిత్రంలో కబడ్డీ టీమ్ కోచ్‌గా కనిపించనుంది. సంపత్ నంది సీటీమార్ కి దర్శక త్వం వహిస్తున్నారు.

## సోనాల్ బెడ్ రూమ్ కులుకుల వెనక కథలు



మెరుపులా మెరిసి మాయమైన కథానాయికల్లో సోనాల్ పేరు కూడా ఉంది. ఆదుకునే హీరోలు దర్శకులు ఉన్నా ఎందుకనో రేసులో వెనకబడిపోయింది. హ్యాపీడేస్ రాహుల్ సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బాలయ్య సరసన వరుస చిత్రాల్లో నటించింది. మాస్ డైరెక్టర్ బోయపాటి వరసగా తన సినిమాల్లో ఛాన్సులు ఇచ్చారు. అయినా కెరీర్ పరంగా ఎందుకనో ఆశించిన స్థాయికి ఎదగడంలో చతికిలబడింది. రామ్ పండగచేస్కోలో ఛాన్స్ దక్కినా అది యావరేజ్. నందమూరి కాంపౌండ్ హీర్ కళ్యాణ్ రామ్ షేర్ అనే మూవీలోనూ నటించింది. డిక్టేటర్.. రూలర్ ఇవేవీ వర్కవుట్ కాలేదు. సోనాల్ ఎక్స్ పోజింగ్.. బికినీ ట్రీట్ ని కూడా ఇండస్ట్రీ మర్చిపోయింది. ఇటీవల ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ప్రయత్నిస్తోందట. అలాగే సోషల్ మీడియాల్లో వేడెక్కించే ట్రీట్ తో మేకర్స్ కి టచ్ లో ఉంది. తాజాగా సోనాల్ రివీల్ చేసిన పడకగది ఫోటో సెన్సేషన్‌గా మారింది. ఇందులో విరహ కన్యనే తలపిస్తూ సోనాల్ ఇచ్చిన ఫోజు వేడెక్కిస్తోంది. బెడ్ రూమ్ కులుకుల ఫోటో యూత్ గుండెల్లో మంటలు పెడుతోంది. అన్నట్టు ఇంతగా ట్రై చేస్తున్నా అటువైపు చూడరేం మన మేకర్స్....?


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండి

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989